మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
TGBIL/25/A0512
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
మంగళవారం
27 అక్టోబర్ 2026
పేజీలు : 6
@mvaartanews
www.mivaartanews.com

# విద్యార్థుల ప్రతిభకు ప్రోత్సాహం..

# కళాశాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి.

- సత్తుపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డీఐఈఓ ఆకస్మిక తనిఖీ.
- సైన్స్ ప్రాక్టికల్స్, ఆర్ట్స్ యాక్టివిటీస్, ఒకేషనల్ ఓజేటీపై విద్యార్థులతో ముఖాముఖి.
- 1970 నాటి పాత భవనాల పరిశీలన..
ఇంటర్మీడియట్ బోర్డు అధికారుల దృష్టికి సమస్యలు.

**సత్తుపల్లి అక్టోబర్ 26 మీ వార్తఆర్ సి:**

విద్యార్థుల విద్యా ప్రమాణాలు, కళాశాలలో మౌలిక వసతుల పరిశీలనపై ఖమ్మం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి (డీఐఈఓ) కె. రవిబాబు ప్రత్యేక దృష్టి సారించారు. సత్తుపల్లిలోని శ్రీ బండి శోభనాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా కళాశాలలోని వివిధ విభాగాలను సందర్శించి విద్యార్థులతో మమేకమయ్యారు. సైన్స్ విభాగం విద్యార్థులతో ప్రయోగాత్మక విద్య (ప్రాక్టికల్స్), ఆర్ట్స్ విద్యార్థులతో విద్యా సంబంధిత యాక్టివిటీస్, ఒకేషనల్ విద్యార్థులతో ఆన్ ది జాబ్ ట్రైనింగ్ (ఓజేటీ) కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయా విభాగాలకు సంబంధించిన అంశాలను విద్యార్థులు డీఐఈఓకు వివరించారు.





**ఐదు దశాబ్దాల పాత భవనాలపై ఆరా..**

కళాశాలలో 1970లో నిర్మించిన పాత భవనాలను డీఐఈఓ రవిబాబు ప్రత్యేకంగా పరిశీలించారు. భవనాల్లోని గదులను సందర్శించి వాటి పరిస్థితిని పరిశీలించారు. అనంతరం సంబంధిత అంశాలను ఇంటర్మీడియట్ బోర్డు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.ఒకవైపు విద్యార్థుల విద్యా కార్యకలాపాలను సమీక్షిస్తూనే, మరోవైపు కళాశాల భవనాలు, మౌలిక వసతులపై దృష్టి సారించడం ఈ ఆకస్మిక తనిఖీలో ప్రత్యేకతగా నిలిచింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గుడిపాటి లక్ష్మయ్య, అధ్యాపకులు పాల్గొన్నారు.

# కొమురం భీమ్ పోరాట స్ఫూర్తి తరతరాలకు ఆదర్శం.

- చర్లలో బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘన నివాళులు.

**చర్ల అక్టోబర్ 26 మీ వార్త ప్రతినిధి:**

ఆదివాసీల ఆత్మగౌరవం, హక్కుల సాధన కోసం అలుపెరగని పోరాటం చేసిన మహనీయుడు కొమురం భీమ్ అని బీఆర్ఎస్ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు అన్నారు. కొమురం భీమ్ జయంతి సందర్భంగా చర్లలోని ఆయన విగ్రహానికి బీఆర్ఎస్ పార్టీ ఆదివాసీ నాయకులు, మండల కమిటీ సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దొడ్డి తాతారావు మాట్లాడుతూ.. ఆదివాసీల ఆత్మగౌరవం కోసం, వారి హక్కుల సాధన కోసం కొమురం భీమ్ చేసిన పోరాటం చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన పోరాట స్ఫూర్తి భావితరాలకు ఎప్పటికీ ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. 'మా గూడెంలో మా రాజ్యం' అనే నినాదంతో ఆదివాసీల స్వయం పాలన కోసం భీమ్ చేసిన పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని, కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 3,146 గూడేలు, తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చారని గుర్తుచేశారు. కొమురం భీమ్ సేవలను గౌరవిస్తూ ఆయన పేరుతో జిల్లాను ఏర్పాటు చేయడంతో పాటు, హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో కొమురం భీమ్ ఆత్మగౌరవ భవనాన్ని నిర్మించారని తెలిపారు. అలాగే ఆయన జయంతిని అధికారికంగా నిర్వహించడం ద్వారా ఆదివాసీ వీరుడి పోరాట చరిత్రను భావితరాలకు తెలియజేసే ప్రయత్నం జరిగిందని పేర్కొన్నారు. ఆదివాసీల హక్కులు, ఆత్మగౌరవం, స్వయం పాలన కోసం కొమురం భీమ్ చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు. పాల్గొన్న నాయకులు: ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఆదివాసీ నాయకులు పలక రమేష్, దుబ్బ సమ్మయ్య, యామల వెంకటేశ్వరరావుతో పాటు పార్టీ సీనియర్ నాయకులు పంజా రాజు, కాకి అనిల్, కొంబత్తిన రాము, గోరింట్ల వెంకటేశ్వరరావు, ఆంబోజి సతీష్, తడికల బుల్లెబ్బాయి, కనుకు భద్రం, అలవాల కృష్ణ, గాధంశెట్టి కిషోర్, పాసిగంటి సంతోష్, కొంగురి సోమరాజు తదితరులు పాల్గొన్నారు.




# ప్రతి దరఖాస్తును పరిశీలించి చర్యలు తీసుకోవాలి.





- ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్.

**ఖమ్మం అక్టోబర్ 26 మీ వార్త ప్రతినిధి:** ప్రతి ఫిర్యాదు దరఖాస్తును పరిశీలించి చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రజల అర్జీలను స్వీకరించారు. వేంసూరు మండలానికి చెందిన డి.అపర్ణ తనకు దివ్యాంగుల పెన్షన్ వస్తుందని, తనకు బ్రతకడం చాలా కష్టంగా ఉందని మాల ఎస్సీ కులానికి చెందిన తాను ఇంటర్ ఉత్తీర్ణత సాధించానని, ఏదైనా ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఉపాధి అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం నగరానికి చెందిన మహమ్మద్ అబ్దుల్ కరీం తాను టీ హబ్ డయాగ్నస్టిక్ సెంటర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నందు ఔట్ సోర్సింగ్ లో ల్యాబ్ టెక్నీషియన్ గా విధులు నిర్వహించానని, జనవరి 2024 లో టర్మినేట్ చేశారని, తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి పరిశీలించి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం నగరానికి చెందిన ఎస్.కే. నస్రీన్ తాను ట్రాన్స్ జెండర్ మహిళగా తనకు ఔట్సోర్సింగ్ ఉద్యోగం కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వ వైద కళాశాల ప్రిన్సిపాల్ కు రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని అన్నారు.ఖమ్మం వైయస్సార్ కాలనీ కు చెందిన ఎం. రోజా తన భర్త తాగుతూ తనను హింసకు గురి చేస్తున్నారని తనకు రక్షణ కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా సంక్షేమ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు వెంటనే తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ జి -2 లో ఘనంగా విజిలెన్స్ అవగాహన

**కమాన్ పూర్** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, రామగుండం -2 ఏరియాలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు - 2026 ఘనంగా ప్రారంభమయ్యాయి. కేంద్ర విజిలెన్స్ కమిషన్ ఆదేశాల మేరకు అక్టోబర్ 26 నుండి నవంబర్ 01 వరకు ఈ వారోత్సవాలు నిర్వహించబడుతున్నాయి.రామగుండం -2 ఏరియా జనరల్ మేనేజర్ తాళ్ళపెల్లి లక్ష్మీపతి గౌడ్ అధ్యక్షతన ఏరియా ప్రధాన కార్యాలయంలో పౌరుల సత్యనిష్ఠ ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంగా జీఎం తాళ్ళ పెల్లి లక్ష్మీపతి గౌడ్ మాట్లాడుతూ...ఈ సంవత్సరం విజిలెన్స్ వారోత్సవాలు నిజాయితీతో సమృద్ధి అనే నినాదం తో జరుపుకుంటునామాని తెలిపారు.సింగరేణి వంటి ప్రతిష్టాత్మక సంస్థలో ప్రతి ఉద్యోగి, అధికారి తమ విధుల్లో పారదర్శకత, నిజాయితీ, జవాబుదారీతనం పాటించాలని పిలుపునిచ్చారు. అవినీతి రహిత సింగరేణి - అభివృద్ధి చెందిన సింగరేణి అని, కంపెనీ నష్టాలను నివారించి లాభాల బాటలో నడపడానికి అవినీతిని అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.బొగ్గు ఉత్పత్తి, రవాణా, కొనుగోళ్లు, కాంట్రాక్ట్ పనులలో పూర్తి పారదర్శకత పాటించాలని, ఎక్కడైనా అవినీతి చోటు చేసుకుంటే నిర్భయంగా విజిలెన్స్ విభాగానికి తెలియజేయాలని సూచించారు.ఈ వారం రోజుల పాటు ఏరియాలోని అన్ని గనులు, విభాగాలలో ఉద్యోగులకు, కార్మికులకు అవగాహన సదస్సులు, వ్యాసరచన పోటీలు బ్యానర్లు, పోస్టర్ల ప్రదర్శన వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

## ఖమ్మం జిల్లా రోలర్ స్కేటింగ్ పోటీల్లో నారాయణ విద్యార్థుల ఘన విజయం.



**ఖమ్మం అక్టోబర్ 26 మీ వార్త ప్రతినిధి:**

ఖమ్మం జిల్లా రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్ కమ్ సెలెక్షన్ ట్రయల్స్‌లో నారాయణ స్కూల్ ఖమ్మం విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి, మొత్తం 14 పతకాలు సాధించారు. నవంబర్ లో జరిగే రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీల్లో పాల్గొంటారు. విద్యార్థులు దార.మిదిలేష్ రెండు సిల్వర్, ఒక బ్రాంజ్ మెడల్స్,బాను తేజ ఒక గోల్డ్, రెండు సిల్వర్ మెడల్స్,దుర్గం వియాన్ సిల్వర్, బ్రాంజ్ మెడల్స్, బెజగం విశ్వ కార్తిక్ మూడు గోల్డ్ మెడల్స్, మహమ్మద్ అర్మాన్ ఖాన్ ఒక గోల్డ్ రెండు సిల్వర్ మెడల్స్ సాధించడం జరిగింది.విద్యార్థులు తమ ప్రతిభ, క్రమశిక్షణ, పట్టుదలతో ఈ విజయాన్ని సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ జి.నవీన్ కుమార్ విజేతలను అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పీఈటీలు చందు, పావని, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి.

- ప్రజావాణిలో అధికారులకు వినతిపత్రం అందజేసిన బీజేపీ మండల అధ్యక్షులు నూప రమేష్.



**చర్ల అక్టోబర్ 26 మీ వార్త ప్రతినిధి:** మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ (బీజేపీ) మండల అధ్యక్షులు, మండల కమిటీ నాయకులు సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలు, మౌలిక వసతుల కొరత, స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంతో పాటు, ఆయా సమస్యలపై అధికారులు తక్షణమే స్పందించి శాశ్వత పరిష్కారాలు చూపాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తమ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే, ప్రజల తరఫున ఆందోళన కార్యక్రమాలు చేపట్టి పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు, మండల కమిటీ సభ్యులు, ఇతర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## చట్ట సంరక్షణలో ప్రజల భాగస్వామ్యం.

- పార్టీలకు అతీతంగా ప్రజాజీవనం.
- అజ్మీరా బాలాజీ నాయక్ మార్కెట్ కమిటీ మాజీ కమిటీ డైరెక్టర్.

**కొత్తగూడెం అక్టోబర్ 26 మీ వార్త ఆర్ సి:**




కొత్తగూడెం టూ టౌన్ పరిధిలో గల ప్రజలు భిన్నత్వంలో ఏకత్వంలో పార్టీలకతీతంగా అన్నదమ్ములవలే కలిసి మెలిసి ఉంటారని ఈ ప్రాంతంలో ఎలాంటి పార్టీ తగాదాలకు కావు లేకుండా ప్రజల జీవనం కొనసాగుతుందని, కొత్తగూడెం 2 టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ యాసిన్ ని మర్యాదపూర్వకంగా కలిసిన కొత్తగూడెం మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ అజ్మీరా బాలాజీ నాయక్ అన్నారు. చట్ట సంరక్షణ కోసం పార్టీ నాయకులు ప్రజలు పూర్తిగా సహకరిస్తారని ఈ సందర్భంగా సిఐ గారితో ముచ్చటించారు.

## మహిళా కండక్టర్‌పై దాడి అమానుషం

దాడికి పాల్పడిన మహిళ ని కఠినంగా శిక్షించాలి

మాజీ జెడ్పీటీసీ పాల్వంచ దుర్గ

**మణుగూరు :** అశ్వాపురం మండలం మిట్టగూడెం గ్రామం వద్ద ఆదివారం ఆర్టీసీ బస్సులో విధులు నిర్వహిస్తున్న మణుగూరు డిపో మహిళా కండక్టర్ ప్రవలికపై జరిగిన దాడిని మాజీ జెడ్పీటీసీ పాల్వంచ దుర్గ తీవ్రంగా ఖండించారు. విధి నిర్వహణలో ఉన్న మహిళా ఉద్యోగిపై దాడికి పాల్పడిన మహిళా ప్రయాణికురాలిని గుర్తించి కఠినంగా శిక్షించాలని ఆమె డిమాండ్ చేశారు.బస్సు నడుస్తున్న సమయంలో మహిళా కండక్టర్ ప్రవలికను ఓ మహిళా ప్రయాణికురాలు బస్సు నుంచి కిందకు తోసేయడంతో ఆమె తీవ్రంగా గాయపడినట్లు తెలిపారు. ఈ ఘటనలో బస్సు వెనుక చక్రం ఆమె కాళ్లపై నుంచి వెళ్లడంతో కుడికాలు విరిగిందని, మరో కాలుకు కూడా తీవ్ర గాయమైందని పేర్కొన్నారు. స్థానికులు వెంటనే స్పందించి 108 అంబులెన్స్ ద్వారా ఆమెను భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.ఆర్టీసీ కార్మికుల భద్రతపై ప్రభుత్వం స్పందించాలిమహాలక్ష్మి పథకం అమల్లోకి వచ్చిన తర్వాత డ్రైవర్లు, కండక్టర్లపై దాడులు పెరుగుతున్నాయని పాల్వంచ దుర్గ ఆవేదన వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బల్లాలు, కుర్చీల వితరణ.





**కారేపల్లి అక్టోబర్ 26 మీ వార్త ప్రతినిధి:**
సింగరేణి మండలం, అప్పాయిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని అప్పాయిగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పులసం రామకృష్ణ విద్యార్థుల సౌకర్యార్థం బల్లాలు కుర్చీలను సోమవారం విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి జయరాజ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు దాతలు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సదుపాయాలను సమకూరుస్తుందని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. కార్పొరేట్ స్థాయిలో ప్రాథమిక స్థాయి నుండి ఆంగ్లంలో బోధించడంతోపాటు ఇతర సదుపాయాలను విద్యాశాఖ సమకూరుస్తుందన్నారు. విద్యార్థులకు బల్లలు కుర్చీలు అందజేసిన రామకృష్ణ వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, అన్నారు విద్యార్థుల విద్యాభివృద్ధికి సహకరించేందుకు ముందుకు వచ్చిన దాత పులసం రామకృష్ణ కుటుంబ సభ్యులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పగడాల మంజుల అప్పాయిగూడెం సర్పంచ్ దండు ప్రవీణ్ హెచ్ఎం సాల్మన్ రాజు డి ఆర్ పి లక్ష్మణ్ గ్రామ పెద్దలు పులసం భద్రం స్కూల్ హెచ్ఎం జి సత్యవతి సత్యం నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బర్లగూడెం ఉద్యోగుల సంఘం నూతన కమిటీ ఎన్నిక.

**- అధ్యక్షులుగా బి.రామ నాయక్.**

**- ప్రధాన కార్యదర్శిగా బి. బాలు నాయక్.**



**కామేపల్లి అక్టోబర్ 26 మీ వార్త ప్రతినిధి:** కామేపల్లి మండలం బర్లగూడెం గ్రామ ఉద్యోగుల సంఘం నూతన కమిటీని ఎన్నిక చేశారు. గ్రామ ఉద్యోగులు సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఆ సంఘం నేతలు మాలోత్ రామారావు, బానోత్ బావ్ సింగ్ తెలిపారు.చైర్మన్ గా బి.బావ్ సింగ్, రైల్వే శాఖ గౌరవ అధ్యక్షులు గా హెచ్ఎం బానోత్ బావు సింగ్, అధ్యక్షులు గా



బి.రామ నాయక్, ఎస్ఏ (ఈ ), ప్రధాన కార్యదర్శి గా ఎం.బాలు నాయక్ ఉపాధ్యాయులు ఎన్నిక య్యారని తెలిపారు. అదే విధంగా ఉపాధ్యక్షులు గా బి.కిషన్, వైద్య శాఖ,డి. సుధీర్, ఏజీఎం,ఎస్‌బీఐ బి.రవికుమార్ ఉపాధ్యా యులు, ఎం.దేవేందర్ సీనియర్ అసిస్టెంట్, డీఈఓ కార్యాలయం, బి.వీరన్న ఉపాధ్యాయులు, బి.నాగేష్, ఎస్ఏ (టీ), కార్యదర్శులు గా బి.భాసు, ఎస్ఏ (టీ) బి.దేవ్ సింగ్, ఎస్ఏ (టీ) బి.సుమన్, శాస్త్రవేత్త, బార్క్,ఎల్. భవ్ సింగ్, రైల్వే శాఖ, నాయక్‌ఖండ బి.సోమేశ్వర్, ఉపాధ్యా యులు, డి.రమేష్ బాబు, బ్యాంక్ మేనేజర్, కోశాధికా రులు గా ఎం. రమేష్ ఉపాధ్యాయులు, ఐ.వీరన్న బాబు, బ్యాంక్ క్యాషియర్ ఆడిట్ కమిటీ గా బి. రమేష్ బాబు, రైల్వే శాఖ ఎల్. రమేష్, పోలీస్ కానిస్టేబుల్, ఎం. రాందాస్ ఉపాధ్యాయులు, ముఖ్య సలహాదారులు గా ఐ.ఆనంద్ పవార్, బీఆర్ ఏఓయూ, బి.బావ్ సింగ్, డీఆర్‌డీఓ, ఎల్.సోమ్లా నాయక్, బీడీఎల్, బి.భద్రు రామారావ్పు, ప్రొఫెసర్, ఎం. రామారావు ఉపాధ్యా యులు, మహిళా ప్రతినిధులు గా బి.శారద, పీఏటీఎం, అధ్యక్షురాలు గా ఎల్.ఇందిర, ఎస్ఏ (ఎం), కార్యదర్శిగా బి.సుజాత, ఎస్ఏ (టీ) ఎన్నికైనట్లు వారు వెల్లడించారు. ఎన్నికల అధికారి సమక్షంలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించడం జరిగిందని వారు తెలిపారు.

## చాగర్ల లక్ష్మయ్య కు త్రీ స్టార్ అవార్డు

**-ఉత్తమ సేవలు అందించినందుకు అవార్డు ప్రధానం**

**- అభినందించిన ఆర్ఎం సదా శివానందం, డిఎం రాధా**

**కామేపల్లి, అక్టోబర్ 26 మీ వార్త ప్రతినిధి :**



కామేపల్లి మండలం తాళ్ల గూడెం గ్రామానికి చెందిన చాగర్ల లక్ష్మయ్య కు సోమవారం త్రీ స్టార్ అవార్డును ప్రధానం చేశారు. యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ ఖమ్మం బ్రాంచ్ లో ఏజెంట్ గా పని చేస్తున్న లక్ష్మయ్య కు హైదరాబాద్ ఆర్ఎం సదా శివానందం,డిఎం జి.రాధా త్రీ స్టార్ అవార్డు ను ప్రధానం చేశారు.ఈ అవార్డును 2025-2026 సంవత్సరం లో ఎక్కువ పాలసీలు చేసినందుకు,పాలసీదారులకు ఉత్తమమైన సేవలు అందించినందుకు వారు అందజేయడం జరిగింది. లక్ష్మయ్యకు అవార్డు రావడం పట్ల ఖాతాదారులు
, పలువురు ఏజెంట్ లు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు, మండల వాసులు, పలువురు అధికారులు ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.త్రీ స్టార్ అవార్డు రావడం పట్ల లక్ష్మయ్య ఆనందాన్ని వ్యక్తం చేశారు. మరింతగా కృషి చేసి విశిష్ట సేవలు అందించి ఆదర్శంగా నిలవడమే తమ లక్ష్యమని ఈ సందర్భంగా లక్ష్మయ్య స్పష్టం చేశారు.తమకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# మహాకవి వాల్మీకి రచించిన రామాయణం సమాజానికి ఎన్నో విలువలను అందించింది.

**- వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్.**

**ఖమ్మం అక్టోబర్ 26 మీ వార్త ప్రతినిధి:**
మహాకవి వాల్మీకి రచించిన రామాయణం ద్వారా సమాజానికి ఎన్నో విలువలు అందాయని వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ అన్నారు. మహాకవి వాల్మీకి జయంతిని పురస్కరించుకొని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ మొదటి అంతస్తులోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని మహాకవి వాల్మీకి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ మహాకవి వాల్మీకి రామాయణాన్ని రచించి, ఆ గ్రంథం ద్వారా సమాజానికి అనేక విలువలను అందించారని పేర్కొన్నారు. రామాయణం ద్వారా ఆదర్శ మానవుడికి ఉండవలసిన లక్షణాలు, మానవ సంబంధాలు, నైతిక విలువలను మహాకవి వాల్మీకి మనందరికీ బోధించారని అన్నారు.మహాకవి వాల్మీకి రచించిన రామాయణం కారణంగా మన దేశంలో కుటుంబ వ్యవస్థ పటిష్టంగా ఉందని ఎమ్మెల్యే తెలిపారు. నేడు ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన వసుధైక కుటుంబం అనే భావన కూడా రామాయణంలోని విలువలతో ముడిపడి ఉందని పేర్కొన్నారు.మహాకావ్యమైన రామాయణాన్ని రచించిన మహాకవి వాల్మీకి జయంతిని పండుగగా జరుపుకోవడం సంతోషకరమని అన్నారు. మహర్షి వాల్మీకి జీవిత



విశేషాలు, ఆయన రచించిన రామాయణంలోని ఆదర్శాలు నేటి సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, అదనపు కలెక్టర్ రెవెన్యూ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా బిసి అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి, వివిధ సంఘాల నాయకులు మల్లికార్జున, రామ చంద్రరావు, దగ్గు శ్రీనివాసరావు, ఉపేందర్, నరసింహారావు, వెంకటేశ్వర్లు, మల్లేశ్వరరావు, మల్లికార్జున రావు, నర్సయ్య, బీసీ కుల సంఘాల నాయకులు, వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ కార్యాలయ సిబ్బంది, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కోట మైసమ్మ జాతర హుండీ లెక్కింపు పూర్తి.

**- గత సంవత్సరం కంటే పెరిగిన ఆదాయం 292311 రూపాయలు.**

**కారేపల్లి అక్టోబర్ 26 మీ వార్త ప్రతినిధి:**
దసరా ఉత్సవాల సందర్భంగా సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి కోటమైసమ్మ జాతర కు సంబంధించి హుండీ ఆదాయాన్ని సోమవారం లెక్కించారు. ప్రతి ఏడాది విజయదశమి (దసరా)ను పురస్కరించుకుని ఇక్కడ ఆరు రోజుల పాటు అమ్మవారి జాతర అంగరంగ వైభవంగా జరుగుతుంది. ఈ నెల దసరా రోజున ప్రారంభమైన జాతరకు లక్షలాది మంది భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. గత సంవత్సరం జాతర ఆదాయం కంటే ఈ సంవత్సరం 2,92, వేల 311 రూపాయలు ఆదాయం అదనంగా లభించింది. గత సంవత్సరం 29లక్షల 10 వేల 386 రూపాయలు రూపాయలు జాతరకు ఆదాయం రాగా ఈ సంవత్సరం 32లక్షల 2వేల 697 రూపాయలు ఆదాయం సమకూరింది. ఈ ఏడాది జాతర అన్ని ఆదాయాలు కల్పుకోని రూ.32.02 లక్షలు ఆదాయం వచ్చినట్లు ఆలయ చైర్మన్ డాక్టర్ పర్సా పట్టాబి రామారావు, ఆలయ ఈవో కట్టుకూరు వెంకటయ్య లు తెలిపారు. ఖమ్మం దేవాదాయ ఇన్స్పెక్టర్ ఆర్.సమత సమక్షంలో హుండీల లెక్కింపును చేపట్టారు. గత ఏడాది కంటే కేవలం రూ.2.92 లక్షల ఆదాయం పెరిగింది. జాతరలో దుకాణాల వేలం హక్కుల ద్వారా రూ.10.96 లక్షలు, హుండి ఆదాయం రూ. 8.02 లక్షలు, పూజా టిక్కెట్ల మ్మకాల ద్వారా రూ. 6.34 లక్షలు, షాపులకు స్థల కిరాయిల ద్వారా రూ. 5.09 లక్షలు అమ్మవారి చీరల వేలం ద్వారా రూ. 57 వేలు, వాహన పూజ లైసెన్స్ ద్వారా రూ. రూ.లక్ష వచ్చినట్లు అధికారులు తెలిపారు. జాతరలో పూజల నిర్వాహణ ద్వారా వచ్చే ఆదాయం గత ఏడాదితో పోల్చితే రూ.1.39 లక్షలు, వేలం ద్వారా 1.32 లక్షలు హుండి ఆదాయం రూ.60 వేలు, పూజా లైసెన్స్ ద్వారా రూ. 16 వేలు ఆదాయం





పెరగగా షాపుల కిరాయిల ద్వారా ఆదాయం రూ.31 వేలు తగ్గగా, అమ్మవారి చీర అమ్మకం ద్వారా రూ.రూ.24 వేలు తగ్గింది. జాతర విజయవంతానికి కృషి చేసిన పోలీసు శాఖ, దేవాదాయశాఖ సిబ్బంది, వైద్యశాఖ, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, ఉసిరికాయలపల్లి గ్రామస్తులు, వాలంటీర్లకు, మీడియాకు ఆధికారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉసిరికాయలపల్లి సర్పంచ్ గుగులోత్ వరలక్ష్మి రాజు, కార్యదర్శి భూక్య నిరంజన్, ఆలయ ప్రధాన అర్చకులు కొత్తలంక కైలాసశర్మ, దేవదాయశాఖ అధికారులు పగడాల మోహన్ కృష్ణ, మూడు మోహన్ చౌహాన్, గణితి నారాయణ, పర్సా సత్యసాయిరాం, గ్రామ పెద్దలు బోడా బస్సీలాల్, ఇస్లావత్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ మహిళా హైడ్రా శిక్షణకు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా క్రికెట్ జట్టుకు కరకగూడెం యువతి దేవి ప్రియ ఎంపిక.

**- తాటిగూడెం గ్రామానికి చెందిన క్రీడాకారిణికి అరుదైన అవకాశం..**
**హర్షం వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు.**

**కరకగూడెం అక్టోబర్ 26 మీ వార్త ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కరకగూడెం మండలం తాటిగూడెం గ్రామానికి చెందిన రామటెంకి దేవి ప్రియ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా క్రికెట్ జట్టుకు ఎంపికైంది. మేడ్చల్ క్రికెట్ ఏరిన (ఎంసీఏ) బెస్ట్ క్రికెట్ అకాడమీ ద్వారా శిక్షణ పొందుతున్న దేవి ప్రియ జిల్లా జట్టుకు ఎంపిక కావడంతో అకాడమీ నిర్వాహకులు, కోచ్‌లు హర్షం వ్యక్తం చేశారు. కోచ్‌లు ఇర్ఫాన్, బుచ్చిబాబు, వెంకట్‌ల మార్గదర్శకత్వంలో దేవి ప్రియ నిరంతరం కఠోర సాధన చేస్తూ, క్రమశిక్షణతో క్రికెట్‌లో తన నైపుణ్యాలను మెరుగుపరుచుకుంది. ఈ కృషి ఫలితంగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా జట్టుకు ఎంపిక కావడం కరకగూడెం మండలానికి, తాటిగూడెం గ్రామానికి, శిక్షణ అందించిన అకాడమీకి గర్వకారణంగా నిలిచింది.





ఏజెన్సీ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారిణులను గుర్తించి, వారికి నాణ్యమైన శిక్షణ అందిస్తూ ఉన్నత స్థాయికి తీసుకెళ్లడంలో మేడ్చల్ క్రికెట్ అరైనా బెస్ట్ క్రికెట్ అకాడమీ చేస్తున్న కృషి అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. కోచ్‌ల శిక్షణ, మార్గదర్శకత్వం, ప్రోత్సాహం యువ క్రీడాకారుల ఎదుగుదలకు ఎంతగానో దోహదపడుతున్నాయని తెలిపారు. జిల్లా జట్టుకు ఎంపికైన దేవి ప్రియ రాబోయే పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి మరిన్ని విజయాలు సాధించాలని కోచ్‌లు ఆకాంక్షించారు. ఆమె ఎంపిక ఇతర యువ క్రీడాకారిణులకు స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు.
దేవి ప్రియ తల్లిదండ్రులు రామటెంకి హనుమంతరావు, ఉమామహేశ్వరి అందించిన ప్రోత్సాహంతో పాటు కోచ్‌ల మార్గదర్శకత్వం ఆమె విజయానికి తోడ్పడ్డాయని పలువురు అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో దేవి ప్రియ క్రికెట్‌లో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి, జిల్లా, రాష్ట్ర స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యావేత్తలు, క్రీడాకారులు, గ్రామస్థులు హృదయపూర్వకంగా అభినందనలు తెలిపారు.

# ధాన్యం వ్యాపారులు సిండికేట్‌గా ఏర్పడి రైతులకు నష్టం కలిగిస్తున్నారు

**రైతుల ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించాలిరైతు సంఘం డివిజన్ కార్యదర్శి రావుల రాజబాబు**



**సత్తుపల్లి అక్టోబర్26మీవార్త అర్ సి :**సత్తుపల్లి ధాన్యం వ్యాపారులు సిండికేట్‌గా ఏర్పడి రైతులకు అందాల్సిన ధరను తగ్గిస్తూ, తక్కువ రేట్లకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారని తెలంగాణ రైతు సంఘం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి రావుల రాజబాబు ఆరోపించారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకునే సమయంలో రైతులు తీవ్రఇబ్బందులుఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.వ్యవసాయానికి పెట్టుబడి ఖర్చులు, ఎరువులు, పురుగుమందులు, కూలీల ఖర్చులు రోజురోజుకూ పెరుగుతున్నప్పటికీ, రైతులకు మాత్రం పండించిన ధాన్యానికి తగిన ధర లభించడం లేదని అన్నారు. వ్యాపారులు పరస్పరం కుమ్మక్కై ధరలను తగ్గించడం వల్ల రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు.ప్రభుత్వం రైతుల సమస్యలపై తక్షణమే స్పందించి, ధాన్యం కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర ప్రకారం ధాన్యం కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకోవాలని, తేమ శాతం తదితర కారణాలతో రైతులను ఇబ్బందులకు గురిచేయకుండా చూడాలని కోరారు. ధాన్యం వ్యాపారుల సిండికేట్‌పై అధికారులు విచారణ జరిపి, రైతులకు నష్టం కలిగించే అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని రావుల రాజబాబు డిమాండ్ చేశారు. రైతులకు న్యాయం జరిగే వరకు రైతు సంఘం తరపున పోరాటం కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు.

# సత్తుపల్లిలో మహిళల కబడ్డీ మహాసంగ్రామం.

- మూడు రోజులపాటు హోరాహోరీగా రాష్ట్రస్థాయి పోటీలు.
- మంత్రి పొంగులేటి జన్మదినం సందర్భంగా మువ్వా యూత్ ఆధ్వర్యంలో క్రీడా సంబరం.
- అక్టోబర్ 28, 29, 30 తేదీల్లో రాణి సెలబ్రేషన్స్ వేదికగా కబడ్డీ సమరం.
- మహిళా క్రీడాకారుల ప్రతిభకు పట్టం కట్టడమే లక్ష్యంమువ్వా విజయబాబు.



**సత్తుపల్లి అక్టోబర్ 26 మీ వార్త ఆర్ సి:**

సత్తుపల్లి గడ్డపై మహిళల కబడ్డీ సమరానికి రంగం సిద్ధమవుతోంది. కూత పెట్టేందుకు క్రీడాకారిణులు.. కరతాళ ధ్వనులతో ఉత్సాహపరిచేందుకు క్రీడాభిమానులు సిద్ధమవుతున్న వేళ మూడు రోజులపాటు సత్తుపల్లిలో క్రీడా పండుగ జరగనుంది. మహిళా క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, రాష్ట్రస్థాయిలో వారికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావడమే లక్ష్యంగా 73వ రాష్ట్రస్థాయి సీనియర్ మహిళల కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నట్లు మాజీ **టీజీఐడీసీ చైర్మన్ మువ్వా విజయబాబు తెలిపారు.**

రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని మువ్వా విజయబాబు ఆధ్వర్యంలో మువ్వా యూత్--సత్తుపల్లి నిర్వహణలో అక్టోబర్ 28, 29, 30 తేదీల్లో సత్తుపల్లిలోని రాణి సెలబ్రేషన్స్ ఫంక్షన్ హాల్ వేదికగా ఈ పోటీలు జరగనున్నాయి. స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి చేతుల మీదుగా ఈ క్రీడా సంబరానికి శ్రీకారం చుట్టనున్నారు.



**మహిళా శక్తికి కబడ్డీ వేదిక..**

సోమవారం రాణి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మువ్వా విజయబాబు మాట్లాడుతూ.. మహిళలు అవకాశాలను అందిపుచ్చుకుంటే ఏ రంగంలోనైనా అద్భుతాలు సృష్టించగలరని, అందుకు క్రీడారంగం మినహాయింపు కాదని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ ఉన్నప్పటికీ సరైన వేదికలు లభించక ఎంతోమంద మహిళా క్రీడాకారులు వెనుకబడి పోతున్నారని, అలాంటి ప్రతిభను వెలుగులోకి తీసుకురావడానికి వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు అభిమానులు పొంగులేటి, మువ్వ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రతిభకు ప్రోత్సాహం.. కళాశాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి!





- సత్తుపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డీఐఈఓ ఆకస్మిక తనిఖీ
- సైన్స్ ప్రాక్టికల్స్, ఆర్ట్స్ యాక్టివిటీస్, ఒకేషనల్ ఓజేటీపై విద్యార్థులతో ముఖాముఖి
- 1970 నాటి పాత భవనాల పరిశీలన.. ఇంటర్మీడియట్ బోర్డు అధికారుల దృష్టికి సమస్యలు

**సత్తుపల్లి, అక్టోబర్ 26 (మీ వార్తఅర్ సి )**

విద్యార్థుల విద్యా ప్రమాణాలు, కళాశాలలో మౌలిక వసతుల పరిశీలనపై ఖమ్మం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి (డీఐఈఓ) కె. రవిబాబు ప్రత్యేక దృష్టి సారించారు. సత్తుపల్లిలోని శ్రీ బండి శోభనాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా కళాశాలలోని వివిధ విభాగాలను సందర్శించి విద్యార్థులతో మమేకమయ్యారు. సైన్స్ విభాగం విద్యార్థులతో ప్రయోగాత్మక విద్య (ప్రాక్టికల్స్), ఆర్ట్స్ విద్యార్థులతో విద్యా సంబంధిత యాక్టివిటీస్, ఒకేషనల్ విద్యార్థులతో ఆన్ ది జాబ్ ట్రైనింగ్ (ఓజేటీ) కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయా విభాగాలకు సంబంధించిన అంశాలను విద్యార్థులు డీఐఈఓకు వివరించారు.

**ఐదు దశాబ్దాల పాత భవనాలపై ఆరా!**

కళాశాలలో 1970లో నిర్మించిన పాత భవనాలను డీఐఈఓ రవిబాబు ప్రత్యేకంగా పరిశీలించారు. భవనాల్లోని గదులను సందర్శించి వాటి పరిస్థితిని పరిశీలించారు. అనంతరం సంబంధిత అంశాలను ఇంటర్మీడియట్ బోర్డు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.ఒకవైపు విద్యార్థుల విద్యా కార్యకలాపాలను సమీక్షిస్తూనే, మరోవైపు కళాశాల భవనాలు, మౌలిక వసతులపై దృష్టి సారించడం ఈ ఆకస్మిక తనిఖీలో ప్రత్యేకతగా నిలిచింది.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గుడిపాటి లక్ష్మయ్య, అధ్యాపకులు పాల్గొన్నారు.

# రైతులు నీటిని పొదుపుగా వాడాలి

- ఆరుతడి పంటలనే సాగు చేయాలి
- కెప్టెన్ బంజర లో రైతు అవగాహన కార్యక్రమం లో ఏవో తారా దేవి

**కామేపల్లి, అక్టోబర్ 26 మీ వార్త ప్రతినిధి :**

రైతులు ఎల్ నినో పరిస్థితుల దృష్ట్యా నీటిని పొదుపుగా వాడాలని, ఆరుతడి పంటలను మాత్రమే సాగు చేయాలని ఏవో బి.తారా దేవి కోరారు. కామేపల్లి మండలం కెప్టెన్ బంజర గ్రామంలో సర్పంచ్ ఆరేం అచ్చమ్మ అధ్యక్షతన ఎల్ నినో పరిస్థితులు, ప్రత్యామ్నాయ పంటల సాగుపై సోమవారం నిర్వహించిన రైతు అవగాహన కార్యక్రమంలో ఆమె రైతులకు పలు సూచనలు చేశారు.

ఎల్ నినో పరిస్థితుల వలన భూగర్భ జలాలు అడుగంటి పోయే అవకాశం ఉందని ఈ నేపథ్యంలో రైతులు నీటిని పొదుపుగా వాడుతూ ఎక్కు వ నీటి అవసరం గల వరి, మొక్కజొన్న పంటలకు బదులుగా ఆరుతడి పంటలు పెసర,మినుము, నువ్వులు,కుసుమ ను సాగు చేయాలని కోరారు. పెసర,మినుము విత్తనాలు మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ వరి పంట సాగు చేయవద్దని కోరారు.



కొత్త లింగాల విద్యుత్ శాఖ ఏఈ ఎన్.శ్రీనివాసులు మాట్లాడుతూ రైతులు నీటితోపాటు విద్యుత్తును పొదుపుగా వాడుకోవాలని కోరారు.ఈ మేరకు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా రైతులకు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సర్పంచ్ ఆరేం అచ్చమ్మ మాట్లాడుతూ అధికారులు సూచించిన విధంగా ఆరుతడి పంటలనే రైతులు సాగు చేయాలని,నీటిని, విద్యుత్తును పొదుపుగా వినియోగించాలని కోరారు.



ఈ అవగాహన కార్యక్రమం లో ఇరిగేషన్ వర్క్ ఇన్స్పెక్టర్ నరసయ్య, ఏఈఓ కే.శ్రీకాంత్, జిపిఓ వెంకన్న, పంచాయితీ సెక్రెటరీ విజయ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి విజయానికి సమష్టిగా కృషి చేయాలి: ఎమ్మెల్యే జారె

- దమ్మపేట మండలంలో ఓటరు నమోదు కేంద్రాల పరిశీలనలి

**దమ్మపేట అక్టోబర్ 26 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:**

ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులంతా ఐక్యంగా పనిచేయాలని గౌరవ ఎమ్మెల్యే లిజారె ఆదినారాయణ పిలుపునిచ్చారు. ఖమ్మం, నల్గొండ ,వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డిజిటల్ విధానంలో చేపడుతున్న ఓటరు నమోదు కార్యక్రమాన్ని దమ్మపేట మండలంలో పరిశీలించారు. ఈ సందర్భంగా బాలరాజుగూడెం ,జగ్గారం, అంకంపాలెం, పట్వారిగూడెం, పార్కలగండి గ్రామపంచాయతీల్లో ఏర్పాటు చేసిన ఓటరు నమోదు కేంద్రాలను సందర్శించి ఆన్‌లైన్ ద్వారా జరుగుతున్న నమోదు ప్రక్రియను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు .అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకునేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు చొరవ చూపాలని సూచించారు. నమోదు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో వ్యవహరించాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి విజయానికి బాధ్యతగా పనిచేయాలని పేర్కొన్నారు. గ్రామాల వారీగా ఓటరు నమోదు కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి అర్హులైన ప్రతి ఒక్కరికీ నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించాలని సూచించారు. పార్టీ శ్రేణుల సమిష్టి కృషితోనే ఎన్నికల్లో మెరుగైన ఫలితాలు సాధించగలమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కక్కిరాల రమేష్ , మండల ప్రధాన కార్యదర్శి వనమాల శ్రీనివాసరావు,సీనియర్ నాయకులు వాసం శ్రీనివాసరావు , సర్పంచులు కుర్సం శ్రీనివాసరావు , వంకా జానకిరాముడు , మోకాళ్ళ గురుమూర్తి, మడకం గంగరాజు , కూరం అర్జున్ రావు , కాంగ్రెస్ నాయకులు బొల్లికొండ నాగేశ్వరరావు , కోర్సా సాగర్ , కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





## ఈపీఎఫ్ఓ నిధి ఆప్కే నికట్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

- అక్టోబర్ 27న నిధి ఆప్కే నికట్ కార్యక్రమం ఖమ్మం హార్వెస్ట్ పబ్లిక్ స్కూల్ వద్ద నిర్వహణ.
- ప్రాంతీయ పీ.ఎఫ్. కమీషనర్ శ్రీనివాస్.

**ఖమ్మం, అక్టోబర్- 26,మీ వార్త ప్రతినిధి.**

ఖమ్మం జిల్లాలోని సంస్థల యజమానులు, ఉద్యోగులు, పెన్షనర్లు ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్, జిల్లా కార్యాలయం, ఖమ్మం వారు అక్టోబర్ 27న ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నిధి ఆప్కే నికట్ కార్యక్రమాన్ని ఖమ్మం హార్వెస్ట్ పబ్లిక్ స్కూల్ వద్ద నిర్వహించనున్నట్టు ప్రాంతీయ పీ.ఎఫ్. కమీషనర్ వై.డి. శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ఉద్యోగులు, యజమానులు, పెన్షనర్లకు వివిధ సేవలు, అవగాహన కార్యక్రమాలు అందించ బడతాయి అని అన్నారు. ఉద్యోగుల కోసం ఆన్‌లైన్ సేవలపై అవగాహన కల్పించడం, కొత్తగా కవరైన సంస్థల యజమానులకు పరిచయం, ఆన్ లైన్ సేవల వివరాలు, పెన్షనర్ లకు జీవన్ ప్రమాణ, ఇతర సమస్యల పరిష్కారం, ప్రధాన మంత్రి వికసిత్ భారత్ రోజ్ గార్ యోజనపై అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ప్రాంతీయ పీ.ఎఫ్ కమీషనర్ శ్రీనివాస్ ఆ ప్రకటనలో తెలిపారు.





## శివాలయం, వేణుగోపాలస్వామి ఆలయాల చైర్మన్ ల ప్రమాణ స్వీకారం





**దమ్మపేట అక్టోబర్ 26మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:**

దమ్మపేట మండల కేంద్రం శివాలయం మరియు వేణుగోపాలస్వామి ఆలయాలకు కమిటీల ప్రమాణ స్వీకారం సోమవారం శివాలయం మండపంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మరియు ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ కే.ఆనంద్, ఈఓ సూర్య ప్రకాషరావు, వరంగల్ ఎండోమెంట్ డిప్యూటీ కమిషనర్ వారి ఆదేశానుసారంతో కమిటీ ప్రమాణస్వీకారం నిర్వహించారు. వేణుగోపాలస్వామి ఆలయ కమిటీ చైర్మన్ పసుమర్తి సత్యనారాయణ శివాలయం కమిటీ చైర్మన్ గా పానకాల సత్యనారాయణ, కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఎమ్మెల్యే జారే మాట్లాడుతూ అశ్వారావుపేట నియోజకవర్గ పరిధిలోని దేవాలయాల అభివృద్ధి లో భాగంగా ఇప్పటికే 102 గుళ్ళకి దూప దీప నైవేద్యం నిమిత్తం ప్రభుత్వం తరపున నిధులు రావడానికి రిజిస్ట్రేషన్ చేయించడం జరిగింది అన్నారు. గ్రంథాలయం, జిమ్ నిర్మాణం తో పాటు ఆధ్యాత్మికంగా ధ్యానం చేసుకోవడానికి ధ్యాన మందిరం నిర్మాణం చేస్తాం అని తెలియజేశారు. పురాతన శివాలయం అయిన దుర్గమ్మ గట్టు పై గల శివాలయంలో కూడా కుటుంబ సమేతంగా వెళ్ళి పూజలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఆధ్యాత్మిక శోభత కల్గే విధంగా చర్యలు చేపట్టి శివాలయం వద్ద కోనేరు, ట్యాంక్ ఏర్పాటు చేసి వచ్చిన భక్తులకు అసౌకర్యం కలగకుండా చేయాలి అన్నారు. శ్రీ శ్రీ శ్రీ సంతాన వేణుగోపాల స్వామి ఆలయ ధర్మకర్తగా పసుమర్తి సత్యనారాయణ(సత్తిపండు), ఆలయ కమిటీ సభ్యులుగా ధర్మసోతు నరేష్, వేముల శ్రీను, దారా గోపి, రాయల భవాని, శివాలయం ఆలయ ధర్మకర్తగా పానకాల సత్యనారాయణ, కమిటీ సభ్యులుగా చిన్నశెట్టి శకుంతల, తేజవత్ రమేష్, అత్తులూరి పోసి, కందుల గోపి, ప్రమాణ స్వీకారం చేసిన వారిలో ఉన్నారు. తదనంతరం ఎమ్మెల్యే చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ దమ్మపేట మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ జెట్టి వెంకటేశ్వరావు పుట్టినరోజు పురస్కరించుకొని కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కక్కిరాల రమేష్, అత్తులూరి వెంకటరామారావు, రావు గంగాధరరావు, వాసం శ్రీను, దారా మల్లికార్జునరావు, చిన్నశెట్టి యుగంధర్, చిట్టిబాబు, పగడాల రాంబాబు, కృష్ణారావు, ఆంగోతు శ్రీనివాసరావు, కౌతా ఉమామహేశ్వరరావు, వసుమర్తి రాంబద్రం, దారా రమేష్, నాగేశ్వరరావు, వనమాల శ్రీనివాసరావు, పానుగంటి లక్ష్మణ్ గౌడ్, గట్ల నాగరాజు, దాసరోజు రామారావు, అన్నవరపు నాగేంద్రరావు, పగడాల కృష్ణారావు, గట్ల సర్వేశ్వరావు, అయ్యప్ప, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## పెండింగ్లో ఉన్న రెండో విడత దళిత బంధు నిధులను విడుదల చేయాలి

**ములుగు** జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించిన రాష్ట్ర దళిత బంధు సాధన సమితి అధ్యక్షులు కోగిల మహేష్ రాష్ట్ర సలహాదారు దర్శనాల సంజీవ బాధితులుగత ప్రభుత్వంలో ఎంపికైన దళిత బంధు బాధితులందరికీ జిల్లా కలెక్టర్ అకౌంట్లో ఉన్న డబ్బులను బాధితుల ఖాతాల్లో జమ చేయాలని సోమవారం గౌరవ జిల్లా కలెక్టర్ దళిత బంధు బాధితులతో కలిసి రాష్ట్ర దళిత బంధు సాధన సమితి అధ్యక్షులు కోగిల మహేష్ దర్శనాల సంజీవ వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా వారు కలెక్టర్ గత తెలంగాణ ప్రభుత్వం గౌరవ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు గౌరవ జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో అధికారుల చేత ములుగు జిల్లాలో 1100 మంది దళిత బంధు లబ్ధిదారులు ఎంపిక జరిగిందని వారికోసం గత ప్రభుత్వం 26 కోట్ల 49 లక్షల రూపాయలను విడుదల చేసిందని వాటిని జమ చేసే క్రమంలో సాధారణ ఎన్నికల కోడ్ రావడం వల్ల ఆ ప్రక్రియ నిలుపుదల జరిగిందని కాబట్టి దయచేసి గౌరవ జిల్లా కలెక్టర్ ఆ నిధులను బాధితుల ఖాతాల్లో జమ చేసే విధంగా ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు అదేవిధంగా ప్రభుత్వ పెద్దలు కూడా స్పందించి మూడు సంవత్సరాలుగా దళిత బంధు నిధుల కోసం చేస్తున్న దళితుల పోరాటాన్ని గుర్తించి తక్షణమే నిధులు విడుదల చేయాలి

## అభివృద్ధి పనులకు గుర్తింపుగా దమ్మపేట సర్పంచ్ దంపతులకు సన్మానం

రాష్ట్రస్థాయి సెమినార్‌లో పాల్గొని వచ్చిన పగడాల రమాదేవి--
రాంబాబులకు కాంగ్రెస్ నాయకుల అభినందనలు



**దమ్మపేట అక్టోబర్ 26మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:**

దమ్మపేట గ్రామ పంచాయతీ పరిధిలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలతో పాటు, ఇటీవల రాష్ట్రస్థాయిలో నిర్వహించిన సెమినార్‌లో పాల్గొని గ్రామానికి గుర్తింపు తీసుకువచ్చిన దమ్మపేట గ్రామ సర్పంచ్ పగడాల రమాదేవిరాంబాబు దంపతులను సోమవారం దమ్మపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. గ్రామ అభివృద్ధికి చేస్తున్న కృషిని, ప్రజాసేవలో చూపుతున్న చొరవను కాంగ్రెస్ పార్టీ నాయకులు అభినందించారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి పాల్గొన్న సర్పంచుల్లో అశ్వారావుపేట నియోజకవర్గం నుంచి ప్రత్యేకంగా ఎంపికై సెమినార్‌లో పాల్గొనడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పగడాల రమాదేవి, రాంబాబు దంపతులకు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి, గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ మరిన్ని విజయాలు సాధించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కక్కిరాల రమేష్, టౌన్ అధ్యక్షులు చి న్నశెట్టి చిట్టి బాబు, ప్రధాన కార్యదర్శి వనమాల శ్రీనివాసరావు , అత్తులూరి రామారావు, గట్ల సర్వేశ్వరావు, పగడాల కృష్ణారావు, పగడాల అరుణ్, గట్ల నాగరాజు, అయ్యప్ప, వేముల శ్రీనివాసరావు దమ్మపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొని సర్పంచ్ దంపతులకు అభినందనలు తెలియజేశారు.

## భారీ వర్ష సూచన అప్రమత్తంగా ఉండాలని అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం.

**ఖమ్మం, అక్టోబర్ -26,మీ వార్త ప్రతినిధి.**

బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ వివిధ శాఖల అధికారులతో రాత్రి జూమ్ మీటింగ్ నిర్వహించి, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సహాయక చర్యలపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో రానున్న మూడు రోజుల పాటు భారీ నుండి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.జిల్లాలో వర్షాల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించేందుకు 24 బై 7 ప్రాతిపదికన కంట్రోల్ రూమ్‌ను మూడు షిఫ్టులలో నిర్వహించాలని అన్నారు. విపత్తు నిర్వహణలో క్షేత్రస్థాయిలో తహసీల్దార్ నోడల్ అధికారులుగా వ్యవహరిస్తారన్నారు. విద్యుత్, తాగునీరు, మత్స్య, సాగునీరు, అగ్నిమాపక, పంచాయతీ రాజ్ తదితర శాఖల అధికారులతో తహసీల్దార్లు సమన్వయం చేసుకుంటూ తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. పాలేరు, వైరా రిజర్వాయర్ల వద్ద నీటి మట్టాలను నిరంతరం పర్యవేక్షించాలని, నీరు ఓవర్‌ఫ్లో అయ్యే ముందు దిగువ ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వచ్చు నీటిని సమర్థవంతంగా వినియోగించుకుంటూ నింపాల్సిన చెరువులను ముందే నింపుకోవాలని సూచించారు. ఖమ్మం, ఎదులాపురం మున్సిపల్ కమిషనర్లు మున్నేరు వాగు పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తంగా ఉంచాలని, అవసరమైన చోట పునరావాస కేంద్రాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. లైఫ్ జాకెట్లు, లైఫ్ బోయ్స్, జేసీబీలు, ట్రాక్టర్లను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. భారీ ఈదురుగాలులు గంటకు 60-70 కి.మీ. వీచే అవకాశం ఉన్నందున రహదారులపై చెట్లు కూలిపోతే వెంటనే తొలగించడానికి వుడ్ కటింగ్ మెషిన్లతో సిబ్బంది సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రమాదకరంగా ఉన్న వాగులు, కాజ్‌వేలు, రహదారుల వద్ద కాపలా ఏర్పాటు చేయాలని పోలీసు శాఖను ఆదేశించారు. గ్రామాలు, పట్టణాల్లో ప్రమాదకరంగా ఉన్న పాత శిథిలావస్థలో ఉన్న ఇళ్లను గుర్తించి, అందులో నివసించే వారిని, ఒంటరిగా ఉన్న వృద్ధులను ముందుగానే సురక్షిత ప్రాంతాలకు లేదా పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. వర్ష తీవ్రతను బట్టి పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలకు సెలవులు ప్రకటించే అధికారాన్ని స్థానిక సీడీపీఓలు, ఎంఈఓలకు ఇస్తూ, ముందస్తుగా రాత్రి లేదా ఉదయాన్నే నిర్ణయం తీసుకుని విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా చూడాలని స్పష్టం చేశారు.అధికారులందరూ తమ హెడ్‌క్వార్టర్స్ అందుబాటులో ఉండాలని, ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి ప్రజలకు సహాయం అందించాలని కలెక్టర్ ఆదేశించారు.

## రక్తదానం చేసి గంగవ్వకు అండగా నిలిచిన స్నేహితులు

**బీర్కూర్,** : బీర్కూర్ మండలం బైరాపూర్ గ్రామానికి చెందిన వృద్ధురాలు గంగవ్వకు ఎముక విరగడంతో బోధన్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో శస్త్రచికిత్స చేయాల్సి వచ్చింది. చికిత్సకు బి పాజిటివ్ రక్తం నాలుగు యూనిట్లు అత్యవసరంగా అవసరమయ్యాయి. ఈ విషయాన్ని లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ సీతలే రమేష్‌కు కుటుంబ సభ్యులు తెలియజేశారు. స్పందించిన ఆయన ముందుగా బంధువులు, స్నేహితులను సంప్రదించి రక్తదాతలను ఏర్పాటు చేసుకోవాలని, అవసరమైతే తాను రక్తాన్ని ఏర్పాటు చేస్తానని భరోసా ఇచ్చారు. రమేష్ సూచనతో మంగళి విఠల్ తన స్నేహితులను సంప్రదించగా, వారు వెంటనే స్పందించి రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చారు. రమేష్ సమక్షంలో ప్రవీణ్ సహకారంతో రక్త గ్రూపులను నిర్ధారించుకుని నిజామాబాద్ రక్తనిధి కేంద్రానికి వెళ్లి పీరయ్య, ప్రకాష్, నవీన్, సాయికిరణ్, సాయిప్రసాద్‌తో కలిసి మంగళి విఠల్ రక్తదానం చేశారు. ఆపద సమయంలో స్పందించి రక్తదానం చేసిన స్నేహితులకు మంగళి విఠల్ కృతజ్ఞతలు తెలిపారు. రక్తదాతలను ప్రోత్సహించి సహకరించిన సీతలే రమేష్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.




# అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు.





- గ్రామాల్లో అన్ని మౌళిక సదుపాయాలు కల్పిస్తాం.
- కూసుమంచి మండలం గోరీలపాడు తండా నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన మంత్రి.

**ఖమ్మం,కూసుమంచి, అక్టోబర్- 26,మీ వార్త ప్రతినిధి.**

రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కూసుమంచి మండలం గోరిల్లపాడు తండాలో రూ. 20 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని మంత్రి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గ్రామానికి డబల్ రోడ్డు, పొలాలకు వెళ్లే దారులు, స్మశాన వాటికల ఏర్పాటుకు చర్యలు చేపడతామన్నారు. యల్ 2, యల్ 3, యల్ 1 లలో అర్హులైన పేదవాళ్లకు ఎవరికైనా పొరపాట్లు ఉంటే సరిదిద్ది ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్నవారికైనా, అర్హులైతే ఈ ప్రభుత్వంలో ఇళ్లు ఇవ్వకుండా ఉండేది లేదని మంత్రి స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తానని, ఇప్పుడు రెండో విడత, ఆపై మూడు, నాలుగు విడతల్లో అర్హులందరికీ ఇస్తామని తెలిపారు. ప్రజా సంక్షేమంలో భాగంగా ప్రజలకు 200 యూనిట్ల ఉచిత కరెంట్, రైతు భరోసా, సన్న వడ్లు పండించిన రైతన్నలకు మద్దతు ధరతో పాటు బోనస్, ఆడబిడ్డలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం, తెల్ల రేషన్ కార్డులు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు అందించడం జరిగిందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో పీఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, డీపీవో వినోద్ కుమార్, హౌజింగ్ పీడీ భూక్యా శ్రీనివాస్, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, కూసుమంచి ఎంపీడీవో జస్వంత్ కుమార్, తహసీల్దార్ సైదులు, స్థానిక సర్పంచ్ బానోత్ సరస్వతి, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి.





- నిర్ణీత గడువులోగా పనులు పూర్తిచేయాలి.
- అభివృద్ధి పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి.

**ఖమ్మం, అక్టోబర్ -26,మీ వార్త ప్రతినిధి.**

పాలేరు నియోజకవర్గంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని, నిర్ణీత గడువులోగా అన్ని పనులను పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. స్థానిక శ్రీ శ్రీ సర్కిల్ లోని క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ పీ. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ఇంజనీరింగ్, ఇరిగేషన్, వ్యవసాయం, గ్రామీణ నీటి సరఫరా, విద్యుత్ తదితర శాఖల అధికారులతో మంత్రి సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు.పనుల పురోగతి, ఎదురవుతున్న సమస్యలు, నిధుల మంజూరుపై అధికారులతో విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, అభివృద్ధి పనులన్నింటినీ నిర్దేశిత కాలపరిమితిలోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. పనుల్లో ఎలాంటి నాణ్యతా లోపాలు ఉండకూడదని తెలిపారు. భూసేకరణ, ఇతర సాంకేతిక సమస్యలు ఉంటే సంబంధిత శాఖల అధికారులు పరస్పరం సమన్వయంతో వెంటనే పరిష్కరించుకోవాలన్నారు. అభివృద్ధి పనులకు ఆటంకంగా మారిన విద్యుత్ స్తంభాలను త్వరితగతిన షిఫ్ట్ చేసేలా విద్యుత్ శాఖ చర్యలు తీసుకోవాలన్నారు.అభివృద్ధి పనుల్లో భూములు, ఇళ్లు కోల్పోతున్న నిర్వాసితులకు న్యాయం జరిగేలా, భూమికి బదులు భూమి, ఇంటికి బదులు ఇల్లు ఇచ్చే దిశగా వేగవంతమైన చర్యలు చేపట్టాలన్నారు. నియోజకవర్గంలో పనుల బిల్లుల చెల్లింపుకు ఎలాంటి కొరత లేకుండా చూసేందుకు ప్రతి నెల 20 కోట్ల నుండి 25 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరుగుతుందని మంత్రి అన్నారు.దేశవ్యాప్తంగా ఎల్నినో ప్రభావం ఉండే అవకాశం ఉన్నందున నీరు, విద్యుత్‌లను అత్యంత పొదుపుగా వినియోగించుకోవాలని మంత్రి సూచించారు. రాబోయే రోజుల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, విద్యుత్ సరఫరా క్రమబద్ధీకరించడానికి ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. నీటి లభ్యత తక్కువగా ఉన్నందున రైతులు రెండో పంట వేయకూడదని వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించి, స్పష్టమైన సమాచారం అందించాలని సూచించారు.ఈ సమీక్షా సమావేశంలో ఇరిగేషన్ సిఈ వాసంతి, ఎస్ఈ ఎం. వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఎస్ఈ యుగంధర్ రావు, పిఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, విద్యుత్ ఎస్ఈ ఇనుగుర్తి శ్రీనివాసా చారి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ శేఖర్ రెడ్డి, మెడికల్ ఈ ఈ ఉమామహేశ్వర రావు, జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య, వివిధ ఇంజనీరింగ్ శాఖల ఈఈ లు, డిఈ లు, తదితరులు పాల్గొన్నారు.

# ముచ్చర్ల నిమ్మ వాగు - మద్దులపల్లి ప్రధాన రహదారికి తక్షణమే మరమ్మతులు చేపట్టాలి

- దెబ్బతిన్న రోడ్డుపై సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో రాస్తారోకో
- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నేత ఎన్ వి రాకేష్

**కామేపల్లి, అక్టోబర్ 26 మీ వార్త ప్రతినిధి :**

కామేపల్లి మండలం ముచ్చర్ల--అడవి మద్దులపల్లి గ్రామాల మధ్య నిమ్మవాగు నుంచి మద్దులపల్లి వరకు తీవ్రంగా దెబ్బతిన్న ఆర్ అండ్ బి ప్రధాన రహదారికి తక్షణమే మరమ్మతులు చేపట్టి, నూతన రహదారిని నిర్మించాలని డిమాండ్ చేస్తూ సోమవారం సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ప్రజలతో కలిసి రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ కామేపల్లి - కారేపల్లి సంయుక్త మండలాల సహాయ కార్యదర్శి ఎన్.వి. రాకేష్ మాట్లాడుతూ, ముచ్చర్ల--అడవి మద్దులపల్లి ప్రధాన రహదారి తీవ్రంగా దెబ్బతిని పెద్దపెద్ద గుంతలు ఏర్పడటంతో ప్రజలు నిత్యం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.ఈ రహదారిపై ప్రయాణించే వాహనదారులు, ప్రయాణికులు ప్రమాదాల భయంతో రాకపోకలు సాగించాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు.
రహదారి గుంతల కారణంగా ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లు, ఇతర వాహనాలు తరచూ మొరాయిస్తున్నాయని, టైర్లు దెబ్బతినడంతో పాటు వాహనాలు మరమ్మతులకు గురవుతున్నాయని పేర్కొన్నారు.దీంతో వాహనదారులు అదనపు ఖర్చులు భరించాల్సి వస్తోందని, గుంతలను తప్పించుకునే క్రమంలో ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉందని అన్నారు.ముఖ్యం గా రాత్రి సమయాల్లో ఈ రహదారిపై ప్రయాణించడం మరింత కష్టంగా మారిందని తెలిపారు.ఈ రహదారిపై నిత్యం ప్రయాణించే రైతులు, వ్యవసాయ కూలీలు, విద్యార్థులు, ఉద్యోగులు, ఇతర గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రాకేష్ అన్నారు.అత్యవసర సమయాల్లో రోగులను ఆసుపత్రులకు తరలించేట ప్పుడు అంబులెన్స్‌లు సైతం ఇబ్బందులు పడుతున్నాయని తెలిపారు.రహదారి దుస్థితి ప్రజల రోజువారీ జీవనంపై ప్రభావం చూపుతోందని, వాహనదారులకు ఆర్థిక భారం కూడా పెరుగుతోం దని పేర్కొన్నారు.ప్రజలు, వామపక్ష, రాజకీయ పార్టీలు పలుమార్లు సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా తగిన పరిష్కారం లభించలేదని అన్నారు.ప్రజలకు సురక్షితమైన రవాణా సౌకర్యం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, గ్రామీణ ప్రాంతాల రహదారుల అభివృద్ధిని నిర్లక్ష్యం చేయడం సరికాదని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య,సంబంధిత అధికారులు వెంటనే స్పందించి నిమ్మవాగు నుంచి మద్దులపల్లి వరకు దెబ్బతిన్న రహదారికి తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని, శాశ్వత పరిష్కారంగా నూతన రహదారి నిర్మాణ పనులను ప్రారంభించాలని డిమాండ్ చేశారు.రహదారి నిర్మాణానికి అవసరమైన నిధులు కేటాయించి, నాణ్యతా ప్రమాణాలతో పనులు పూర్తి చేయాలని కోరారు.ప్రభుత్వం, అధికారులు వెంటనే స్పందించి రహదారి సమస్యను పరిష్కరించక పోతే స్థానిక ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఎన్.వి. రాకేష్ హెచ్చరించారు. ప్రజల రవాణా సౌకర్యం, వాహనదారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ముచ్చర్ల--అడవి మద్దులపల్లి రహదారికి తక్షణమే మరమ్మతులు చేపట్టి, నూతన రహదారిని నిర్మించాలని సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ డిమాండ్ చేసింది.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు రాజకీయ పార్టీల నాయకులు ఎన్. మల్లికార్జునరావు (బిజెపి) రాయల శ్రీను (కాంగ్రెస్) రాయల పుల్లయ్య (బిఆర్ఎస్) కొత్తపల్లి కోటేశ్వరరావు,బత్తుల మల్లమ్మ,చల్ల మంగ,చల్లా రాజు,ప్రణయ్,ఉపేందర్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.



# ఎల్‌నినో ప్రభావంపై రైతులు అప్రమత్తంగా ఉండాలి

**- తక్కువ నీటితో పండే పంటలను ఎంచుకోవాలి ఎమ్మెల్యే జారె**

ఎల్‌నినో ప్రభావంతో రాబోయే రోజుల్లో వర్షాభావం లోపించి ఎండలు తీవ్రంగా ఉండే అవకాశం ఉన్నందున రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గారు సూచించారు వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తక్కువ నీటితో పండించే పంటలను ఎంచుకోవాలని నీటి లభ్యతను అంచనా వేసిన తర్వాతే సాగు ప్రారంభించాలని రైతులకు సూచించారు దమ్మపేట మండలంలోని రైతు వేదికలో ఆత్మ కమిటీ ఆధ్వర్యంలో చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు గారి అధ్యక్షతన రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ ప్రస్తుతం నీరు అందుబాటులో ఉందని ఎక్కువ నీరు అవసరమయ్యే పంటలను సాగు చేస్తే పంట చేతికొచ్చే సమయంలో నీటి కొరత ఏర్పడి రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని తెలిపారు

రాబోయే ఏడు నుంచి ఎనిమిది నెలల పాటు అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటించాలని పేర్కొన్నారు తమకు అందుబాటులో ఉన్న నీటి వనరులు భూమి స్వభావం వాతావరణ పరిస్థితులను బట్టి పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగిస్తూ వ్యవసాయంలో నష్టాలను తగ్గించుకునే దిశగా రైతులు ప్రణాళికలు రూపొందించుకోవాలని అన్నారు



**గ్రామ గ్రామాన రైతులకు అవగాహన కల్పించాలి**

ఎల్‌నినో ప్రభావం వర్షాల కొరత అధిక ఉష్ణోగ్రతల వల్ల వ్యవసాయంపై పడే ప్రభావాన్ని రైతులకు వివరించాలని అధికారులకు సూచించారు గ్రామసభల ద్వారా ప్రతి గ్రామంలో రైతులతో పాటు ప్రజలకు కూడా ఈ విషయాలపై అవగాహన కల్పించాలని తెలిపారు వ్యవసాయ శాఖ అధికారులు వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు అందుబాటులో ఉంటూ స్థానిక పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపికపై తగిన సలహాలు ఇవ్వాలని సూచించారు రైతులు ముందుగానే అప్రమత్తమై నీటి లభ్యతకు అనుగుణంగా సాగు ప్రణాళికలు రూపొందించుకుంటే పంట నష్టాలను కొంతవరకు నివారించవచ్చని ఈ సందర్భంగా వివరించారు రైతులు అధికారుల సూచనలు పాటిస్తూ నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఆత్మకమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్ర రావు గారు స్థానిక సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు గారు, ఏడీఈ రవికుమార్ గారు అగ్రికల్చర్ ఏఈఓ లు అనుబాబు గారు, చంద్రశేఖర్ రెడ్డి గారు, కావ్య గారు వినోద్ గారు, కేశవరావు గారు, కాంగ్రెస్ నాయకులు వాసం శ్రీనివాసరావు గారు, బండి చెన్నా రెడ్డి గారు, మోహన్ రావు గారు, ఆత్మ కమిటీ డైరెక్టర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడీల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**- ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలి**

**- కామేపల్లి ప్రాజెక్ట్ సిడిపిఓ కు ఐ యఫ్ టి యు వినతి**

**కామేపల్లి, అక్టోబర్ 26 మీ వార్త ప్రతినిధి :**

అంగన్వాడీ టీచర్లు,హెల్పర్ల సమస్యలను సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉంచ డం,ఖాళీ పోస్టులను భర్తీ చేయకపోవడం,శిథిలావస్థ లో ఉన్న కేంద్రాలకు కనీస మౌలిక వసతులు కల్పిం చకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు షేక్ సుభహాన్ విమర్శించారు.అంగన్వాడీ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రగతిశీల అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ( ఐ ఎఫ్ టి యు ) కామేపల్లి ప్రాజెక్టు కమిటీ ఆధ్వర్యంలో సీడీపీఓ ఉమాకు సోమవా రం వినతిపత్రం సమర్పించా రు.ఈ సందర్భంగా భారత కార్మిక సంఘాల సమాఖ్య జిల్లా అధ్యక్షులు షేక్ సుభహాన్ మాట్లాడు తూ అంగన్వాడీ కేంద్రాలను నిర్వహిస్తున్న కార్యకర్తలు, సహాయకుల శ్రమను ప్రభుత్వం గుర్తించాలి తప్ప, వారిపై అదనపు పని భారం మోపడం తగదని అన్నారు. అనేక సంవత్సరాలుగా ఖాళీగా ఉన్న టీచర్,హెల్పర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని,శిథిలావస్థలో ఉన్న,అద్దె భవనాల స్థానంలో పక్కా భవనాలు నిర్మించి,ప్రతి కేంద్రానికి కనీస మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని,పీఫ్ , ఈఎస్ఐ ఆరోగ్య బీమా,ఉద్యోగ భద్రత కల్పించాలని.పదవీ విరమణ చేసిన అంగన్వాడీ ఉద్యోగులకు పెండింగ్ బెనిఫిట్స్ వెంటనే విడుదల చేయడంతో పాటు,పదవీ విరమణ ప్రయోజనాలను రూ.10 లక్షలకు పెంచాలని కోరారు.చిన్నపిల్లలకు పౌష్టికాహారం, ప్రాథమిక విద్య,ఆరోగ్య సంరక్షణ అందించడంలో అంగన్వాడీ లు కీలక పాత్ర పోషిస్తున్న ప్పటికీ కేంద్రాల్లో అవసరమైన సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం అన్యాయమని అన్నారు. అంగన్వాడీ వ్యవస్థను బలోపేతం చేయకుండా మహిళా శిశు సంక్షేమం సాధ్యం కాదని స్పష్టం చేశారు.అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను కేవలం వినతిపత్రాలకే పరిమితం చేయకుండా, ప్రభుత్వం తక్షణ పరిష్కార చర్యలు చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కామేపల్లి ప్రాజెక్టు ప్రధాన కార్యదర్శి శిరోమణి, నాయకులు లక్ష్మీమణి, విజయ,కమల,వెంకటలక్ష్మి, విజయ తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత.

## - అప్రమత్తంగా ఉందాం సైబర్ నేరాలను అరికడదాం.

**సత్తుపల్లి అక్టోబర్ 26 మీ వార్త టౌన్ రిపోర్టర్**

సత్తుపల్లిసైబర్ నేరాల పట్ల విద్యార్థులు, ప్రజల్లో అవగాహన కల్పించేందుకు పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా గంగారం 15వ పోలీసు బెటాలియన్ ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు వ్యాసరచన పోటీ నిర్వహించారు.

'సైబర్ నేరాల నివారణలో పౌరుల పాత్ర' అనే అంశంపై నిర్వహించిన ఈ పోటీలో విద్యార్థులు పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ప్రతిరోజూ వినియోగించే మొబైల్ ఫోన్లు, ఇంటర్నెట్, ఆన్‌లైన్ బ్యాంకింగ్, సోషల్ మీడియా విషయంలో అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులు పేర్కొన్నారు. ఆన్‌లైన్ మోసాలు, ఓటీపీ మోసాలు, హ్యాకింగ్, వ్యక్తిగత సమాచార చోరీ, సైబర్ వేధింపుల పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వ్యవహరించాలని అభిప్రాయపడ్డారు.

సైబర్ నేరాల నివారణ పౌరులందరి బాధ్యత అని తెలిపారు.

విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఓటీపీలు, ఏటీఎం పిన్‌లు, పాస్‌వర్డ్‌లు, బ్యాంకు వివరాలను అపరిచితులతో పంచుకోవద్దని విద్యార్థులకు సూచించారు. తెలియని లింకులపై క్లిక్ చేయడం, నమ్మకం లేని వ్యక్తులు పంపే ఫైళ్లను డౌన్‌లోడ్ చేయడం ప్రమాదకరమన్నారు.

వ్యక్తిగత ఫొటోలు, చిరునామాలు, పాస్‌వర్డ్‌లు, ఇతర కీలక సమాచారాన్ని సోషల్ మీడియాలో బహిరంగంగా పంచుకోరాదని తెలిపారు.ఆన్‌లైన్ మోసంలో డబ్బు పోగొట్టుకుంటే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఆన్‌లైన్‌లో ఎవరైనా బెదిరించినా, వేధించినా వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులకు తెలియజేయాలని చెప్పారు. విద్యార్థులు, తల్లిదండ్రులు సైబర్ భద్రతపై అవగాహన పెంచుకోవాలని, సాంకేతికతను విద్య, విజ్ఞానం, సత్కార్యాల కోసం ఉపయోగించుకోవాలని హితవు పలికారు.పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పోలీసులు తెలిపారు.

సైబర్ నేరాలకు పాల్పడేవారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో 15వ బెటాలియన్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# అర్నాబ్ తుపాను ప్రభావం - తెలంగాణకు భారీ వర్ష సూచన

వర్షాలు లేక ఎండిపోతున్న పంటలు చూసి అల్లాడుతున్న రైతులకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం శుభవార్త చెప్పిం ది. బంగాళాఖాతంలో ఏర్పడిన అర్నాబ్ తుపాను ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలో రేపు, ఎల్లుండి వర్షాలు కురిసే అవకా శం ఉందని ప్రకటించింది. రేపు జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపే ట, మహబూబాబాద్, వరంగల్, హనుమ కొండ, జనగాం, సిద్ధిపేట, యాదాద్రి భువనగిరి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఉరుములు మెరుపులు ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. గంటలకు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని వెల్లడించింది.

**పలు జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో హెచ్చరికలను జారీ**

ఎల్లుండి ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబ్ బాద్ జిల్లాల్లో అతిభారీ వర్షం పడే అవకాశం ఉన్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. గంటకు 50 నుంచి 60 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. ఈ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలను జారీ చేసింది. జయశంకర్ భూపాలపల్లి, సూర్యాపేట, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నందున ఈ జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో హెచ్చరికలను జారీ చేసింది.



**ఆంధ్రప్రదేశ్, యానాం తీరాలను దాటే అవకాశం**

అర్నాబ్ తుఫాను సాయంత్రానికి పశ్చిమ మధ్య బంగాళా ఖాతంలో పశ్చిమ-వాయువ్య దిశగా కదులుతూ మరింత బలపడి తీవ్ర తుఫానుగా మారే అవకాశం ఉంది. అనంతరం, రేపటికి అదే ప్రాంతంలో అతి తీవ్ర తుఫానుగా బలపడే అవకాశం ఉంది. ఆ తరువాత ఈ తుఫాను వాయువ్య దిశగా కదులుతూ, ఎల్లుండి ఉదయం నుంచి మధ్యాహ్ననికి ముందు సమయంలో ఏపీలోని బాపట్ల, విశాఖపట్నం మధ్య, యానాం సమీపంలో ఆంధ్రప్రదేశ్, యానాం తీరాలను దాటే అవకాశం ఉంది. తీరం దాటే సమయంలో ఇది అతి తీవ్ర తుఫానుగా ఉండే అవకాశం ఉంది. ఆ సమయంలో గరిష్ఠంగా నిరంతర గాలుల వేగం గంటకు 115--125 కి.మీ. ఉండవచ్చు.

# క్రిమినల్స్ నడిపే పార్టీ బీజేపీ



పరువు నష్టం కేసులో లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి ఊరట లభించడంతో బీజేపీపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించింది కాంగ్రెస్. బీజేపీని నేరస్థులు నడిపే పార్టీగా అభివర్ణించింది. గాంధేయ మార్గంలో పోరాడి, ప్రేమ, కరుణ, పట్టుదలతో బీజేపీని ఓడిస్తామని పేర్కొంది. బీజేపీ నేత అమిత్ షాపై 2018లో చేసిన వ్యాఖ్యలకు సంబంధించి ఆయనపై నమోదైన పరువు నష్టం కేసులో ఉత్తర్‌ప్రదేశ్‌లోని సుల్తాన్‌పుర్ ప్రత్యేక ఎంపీ, ఎమ్మెల్యే కోర్టు నిర్దోషిగా సోమవారం ఉదయం ప్రకటించగా, ఆ తీర్పును కాంగ్రెస్ స్వాగతించింది. నిజం గెలిచిందని పేర్కొంది. బీజేపీ అధికారంలోకి రావడానికి నేరాలకు పాల్పడిన వారిని ప్రోత్సహిస్తోందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఆరోపించారు. ఆ పార్టీని ఓడించేందుకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. అయితే ఆ పోరాటం హింసకు తావులేకుండా మహాత్మా గాంధీ చూపిన మార్గంలోనే సాగుతుందని చెప్పారు. ప్రేమ, కరుణ, పట్టుదలతో బీజేపీని ఎదుర్కొంటామని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ 2018లో చేసిన వ్యాఖ్యల్లో పరువు నష్టం కలిగించే అంశం లేదని కోర్టు స్పష్టం చేసిందని కేసీ వేణుగోపాల్ పేర్కొన్నారు. అమిత్ షాను వ్యక్తిగతంగా కించపరచాలనే ఉద్దేశంతో ఆ వ్యాఖ్యలు చేయలేదని రాహుల్ తరఫున హాజరైన న్యాయవాది వాదించారు. "ఈ కేసులో రాహుల్ గాంధీ నిర్దోషిగా విడుదలయ్యారు. ఫిర్యాదుదారునికి దావా వేసేందుకు చట్టపరమైన అర్హత లేదని కోర్టు నిర్ధారించింది. రాహుల్ గాంధీ నిర్దోషిగా తేలడం పట్ల ప్రస్తుతం మా సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నాం. తీర్పు ఉత్తర్వులను పూర్తిగా పరిశీలించలేదు. ఈ కేసును కొట్టివేయడానికి గల నిర్దిష్ట కారణాలు లేదా ప్రాతిపదిక ఏమిటో, పూర్తి తీర్పు ప్రతిని చూసిన తర్వాతే చెప్పగలము" అని రాహుల్ తరఫు న్యాయవాది కాశీ ప్రసాద్ శుక్లా అన్నారు. తాజాగా ఆ కేసులో విచారణ పూర్తి చేసిన సుల్తాన్‌పుర్ ప్రత్యేక కోర్టు రాహుల్ గాంధీని నిర్దోషిగా ప్రకటించింది. అదనపు చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ శుభమ్ వర్మ తీర్పు వెలువరించారు. కోర్టు నిర్ణయంతో ఎనిమిదేళ్లుగా కొనసాగుతున్న ఆ కేసుకు ముగింపు లభించింది. తీర్పు వెలువడిన సమయంలో రాహుల్ గాంధీ కోర్టులోనే ఉన్నారు. అనంతరం ఆయన బయటకు రాగానే కాంగ్రెస్ కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. డప్పులు కొడుతూ, మిఠాయిలు పంచుతూ ఆనందం వ్యక్తం చేశారు. 'సత్యమేవ జయతే' అంటూ నినాదాలు చేశారు. కోర్టు తీర్పు తమ వాదనకు బలం చేకూర్చిందని కాంగ్రెస్ భావిస్తోంది. అదే సమయంలో బీజేపీపై రాజకీయ విమర్శలను మరింత గట్టిగా వినిపించింది. 2018లో కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఈ వివాదం మొదలైంది. ఆ సమయంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా ఉన్న అమిత్ షాపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా చర్చకు దారితీశాయి. బెంగళూరులో జరిగిన మీడియా సమావేశంలో రాహుల్ మాట్లాడుతూ, హత్య కేసులో నిందితుడిగా ఉన్న వ్యక్తి బీజేపీ అధ్యక్షుడిగా ఉన్నారని వ్యాఖ్యానించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆ వ్యాఖ్యలు అమిత్ షా ప్రతిష్ఠను దెబ్బతీసేలా ఉన్నాయని ఆరోపిస్తూ సుల్తాన్‌పుర్‌కు చెందిన బీజేపీ నేత విజయ్ మిశ్రా కోర్టును ఆశ్రయించారు. 2018 ఆగస్టు 4న విజయ్ మిశ్రా పరువు నష్టం ఫిర్యాదు దాఖలు చేశారు. ఆ కేసులో రాహుల్ గాంధీ 2023లో కోర్టుకు హాజరై బెయిల్ పొందారు. అనంతరం కేసు విచారణ కొనసాగింది. రాహుల్ చేసిన వ్యాఖ్యలను ఫిర్యాదుదారుడు తప్పుబట్టగా, వాటిని సందర్భం నుంచి విడదీసి చూస్తున్నారని కాంగ్రెస్ నేత తరఫు న్యాయవాదులు వాదించారు.

## ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి

ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వంపై కాంగ్రెస్ పార్టీ మరోసారి విమర్శలు గుప్పించింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌ను కాపాడేందుకు ప్రభుత్వం అన్ని రకాల మార్గాలను ఉపయోగిస్తోందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేశారు. ఓటు చోరీకి సంబంధించి అనేక అంశాలు వెలుగులోకి వచ్చాయని ఖర్గే అన్నారు. అయినప్పటికీ జ్ఞానేశ్ కుమార్‌కు రక్షణ కల్పించేందుకు మోదీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో ఉపయోగిస్తున్న సాఫ్ట్‌వేర్ వివరాలను సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) కింద కోరితే, ఎన్నికల సంఘం వాణిజ్య రహస్యాలు అనే కారణంతో సమాధానం ఇవ్వడానికి నిరాకరించిందని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై పారదర్శకత అవసరమని డిమాండ్ చేస్తున్నారు. ఉత్తర్‌ప్రదేశ్‌లో 16.18 లక్షల ఫామ్-6 దరఖాస్తులకు సంబంధించిన వివరాలను బహిరంగంగా వెల్లడించలేదని ఆరోపించారు. పిలిభిత్ జిల్లాలో 10,470 మంది ఓటర్ల రికార్డుల్లో అవకతవకలు గుర్తించినట్లు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తం గా ఫామ్-6, ఫామ్-7, ఫామ్-8 దరఖాస్తులపై విచారణకు ఆదేశించాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు. ఓటరు జాబితాల్లో కొత్తగా పేర్లు చేర్చడం, తొలగించడం, వివరాల్లో మార్పులు చేయడం వంటి ప్రక్రియల్లో ఈ ఫారాలు కీలక పాత్ర పోషిస్తాయి.

**మూడు ప్రధాన డిమాండ్లు**

బీజేపీకి, ఎన్నికల సంఘానికి మధ్య కుమ్మక్కు ఉందన్నది ఇండియా కూటమి ఆరోపణ అని ఖర్గే పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మూడు ప్రధాన డిమాండ్లను ముందుకు తెచ్చారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి. ఎన్నికల కమిషనర్లకు రక్షణ కల్పించే 2023 చట్టాన్ని రద్దు చేయాలి. ఎస్ఐఆర్ ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలి. అక్రమంగా తొలగించిన ఓటర్ల పేర్లను తిరిగి చేర్చాలి. అన్ని ఎన్నికలను పేపర్ బ్యాలెట్ల ద్వారా నిర్వహించాలని కూడా ఖర్గే డిమాండ్ చేశారు. ఈ పోరాటం కేవలం ఓట్ల పరిరక్షణకే పరిమితం కాదని, రాజ్యాంగం, ప్రజాస్వామ్యాన్ని కాపాడే ప్రజా ఉద్యమమని వ్యాఖ్యానించారు.

**భారీ ర్యాలీకి పిలుపు**

ఓట్ చోరీకి వ్యతిరేకంగా నవంబర్ 1న దిల్లీలోని రాంలీలా మైదానంలో నిర్వహించనున్న బహిరంగ సభకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఖర్గే పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం చేపడుతున్న ఈ పోరాటంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు.

**మన్ కీ బాత్‌ను పక్కన పెట్టండి : జైరాం రమేశ్**

మరోవైపు, నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయంటూ ప్రధాని మోదీని కాంగ్రెస్ లక్ష్యంగా చేసుకుంది. దీపావళికి ముందు ఆహార పదార్థాలు, డ్రై ఫ్రూట్స్ ధరలు పెరగడం సామాన్య కుటుంబాల బడ్జెట్‌పై ప్రభావం చూపుతోందని జైరాం రమేశ్ అన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ)ను ప్రస్తావించిన ఓ మీడియా కథనాన్ని ఆయన ఎక్స్‌లో పంచుకున్నారు. కొన్ని ఆహార పదార్థాల ధరలు నిరంతరం పెరుగుతున్నాయని, దీంతో కుటుంబాల ఖర్చులు అధికమవుతున్నాయని ఆ కథనం పేర్కొన్నట్లు తెలిపారు. మరో కథనాన్ని ఉటంకిస్తూ పిస్తా, బాదం, జీడిపప్పు, యాలకుల ధరలు కూడా పెరిగాయని వెల్లడించారు.

**ఉల్లిపాయలు, చక్కెర ధరల పెరుగుదలపై విమర్శలు**

ప్రభుత్వ గణాంకాల ప్రకారం ద్రవ్యోల్బణం పెరుగుతోందని జైరాం రమేశ్ పేర్కొన్నారు. గత నాలుగు నెలల్లో ఉల్లిపాయల ధరలు 85 శాతం, చక్కెర ధరలు 34 శాతం పెరిగాయని ఆయన తెలిపారు. గత నెలలోనే టమాటాల ధరలు 8.5 శాతం, కందిపప్పు ధరలు 3.5 శాతం, శనగపప్పు ధరలు 3.1 శాతం పెరిగాయని పేర్కొన్నారు. దీపావళికి ముందు కిలో బాదం ధర రూ.1,300కు చేరిందని, పచ్చి యాలకుల ధర కిలోకు రూ.300 మేర పెరిగిందని ఆయన ఆరోపించారు. ఈ ధరల పెరుగుదలతో పండుగ జరుపుకోవాలా? కుటుంబ ఖర్చులను ఎలా నిర్వహించాలా? అనే సందిగ్ధంలో సగటు కుటుంబాలు ఉన్నాయని వ్యాఖ్యానించారు.

# బిజినెస్

## ప్రైవేటు బ్యాంకులు.. పటిష్ట లాభాలు




ప్రయివేట్ రంగ దిగ్గజం కొటక్ మహీంద్రా బ్యాంక్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2026--27) రెండో త్రైమాసికంలో పటిష్ట ఫలితాలు సాధించింది. వార్షికంగా జూలై--సెప్టెంబర్(క్యూ2)లో కన్సాలిడేటెడ్ నికర లాభం 26 శాతం ఎగసి రూ. 5,645 కోట్లకు చేరింది. స్టాండెలోన్ నికర లాభం సైతం 29 శాతం జంప్‌చేసి రూ. 4,212 కోట్లను తాకింది. ఆదాయం పుంజుకోవడం, ప్రొవిజన్లు తగ్గడం ఇందుకు సహకరించింది. నికర వడ్డీ ఆదాయం 16 శాతం వృద్ధితో రూ. 8,459 కోట్లకు చేరింది. స్థూల మొండిబకాయిలు(ఎన్‌పీఏలు) 1.39 శాతం నుంచి 1.04 శాతానికి దిగివచ్చాయి. స్లిప్పేజీలు రూ. 1,629 కోట్ల నుంచి రూ. 1,230 కోట్లకు తగ్గాయి. మొత్తం ప్రొవిజన్లు 15 శాతం వెనకడుగుతో రూ. 803 కోట్లకు పరిమితమయ్యాయి. ప్రయివేట్ రంగ సంస్థ ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2026--27) రెండో త్రైమాసికంలో పటిష్ట ఫలితాలు సాధించింది. వార్షికంగా జూలై--సెప్టెంబర్(క్యూ2)లో కన్సాలిడేటెడ్ నికర లాభం మూడు రెట్లు దూసుకెళ్లి రూ. 1,045 కోట్లకు చేరింది. గతేడాది(2025--26) ఇదే కాలంలో కేవలం రూ. 352 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం రూ. 11,828 కోట్ల నుంచి రూ. 14,218 కోట్లకు జంప్‌చేసింది. వడ్డీ ఆదాయం సైతం రూ. 9,937 కోట్ల నుంచి రూ. 11,922 కోట్లకు ఎగసింది. స్థూల మొండిబకాయిలు(ఎన్‌పీఏలు) 1.86 శాతం నుంచి 1.32 శాతానికి, నికర ఎన్‌పీఏలు 0.52 శాతం నుంచి 0.4 శాతానికి దిగివచ్చాయి. కనీస మూలధన నిష్పత్తి 14.67 శాతంగా నమోదైంది.

## 4 రోజుల నష్టాలకు బ్రేక్..

## లాభాల్లో ముగిసిన సూచీలు

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు (సెన్సెక్స్ నిఫ్టీ) లాభాల్లో ముగిశాయి. ఓ వైపు అంతర్జాతీయంగా చమురు ధరలు గరిష్ఠ స్థాయుల వద్ద కొనసాగుతున్నప్పటికీ.. ఫార్మా, హెల్త్‌కేర్, మెటల్ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు రాణించాయి. దీంతో నాలుగు రోజుల వరుస నష్టాలకు బ్రేక్ పడింది. సెన్సెక్స్ ఉదయం 72,990.04 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 73,123.83) నష్టాల్లో ప్రారంభమైంది. కాసేపటి తర్వాత లాభాల్లోకి వచ్చిన సూచీ.. చివరికి 482.92 పాయింట్ల లాభంతో 73,606.75 వద్ద ముగిసింది. నిఫ్టీ 153.20 పాయింట్ల లాభంతో 22,753.20 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 95.19గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో అదానీ పోర్ట్స్, ఎటర్నల్, కొటక్ మహీంద్రా, ట్రెంట్, టాటా స్టీల్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. బజాజ్ ఫైనాన్స్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, మారుతీ సుజుకీ, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 115 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4018 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

# నగదు చలామణిలో వృద్ధి అయిదేళ్ల గరిష్టానికి



దేశీయంగా ఈనెల 15వ తేదీ నాటికి చలామణిలో ఉన్న నగదు విలువ రూ.43.46 లక్షల కోట్లకు చేరిందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) తెలిపింది. గతేడాది ఇదే సమయం కంటే ఇది 13.5% ఎక్కువని, ఈ వృద్ధి అయిదేళ్ల గరిష్ఠమని వెల్లడించింది. రిజర్వ్ మనీ కూడా 10.3% వృద్ధితో రూ.53.24 లక్షల కోట్లకు చేరుకుంది. సెప్టెంబరు 30తో ముగిసిన పక్షంలో కూడా చలామణిలో ఉన్న నగదు వృద్ధి 13.3 శాతంగా నమోదైంది.

**ఎఫ్‌సీఎన్‌ఆర్(బీ) డిపాజిట్ల వల్లేనా?**

రూపాయి పతనాన్ని ఆపే లక్ష్యంతో జూన్ 8న ప్రవేశపెట్టిన ఫారిన్ కరెన్సీ నాన్-రెసిడెంట్ (బ్యాంక్) /ఎఫ్‌సీఎన్‌ఆర్(బీ) డిపాజిట్ పథకమూ చలామణిలో ఉన్న కరెన్సీ వృద్ధికి ప్రధాన కారణాల్లో ఒకటిగా భావిస్తున్నారు. ఈ పథకం కింద ఆగస్టు 31 వరకు బ్యాంకులు 133 బిలియన్ డాలర్లు సమీకరించాయి.

2025-26లో బహిరంగ మార్కెట్ కార్యకలాపాల ద్వారా రూ.8.8 లక్షల కోట్ల విలువైన ప్రభుత్వ సెక్యూరిటీలను ఆర్‌బీఐ కొనుగోలు చేసి, వ్యవస్థలో ద్రవ్య లభ్యత పెంచింది. ఈ ఆర్థిక సంవత్సరంలోనూ స్వాప్ సదుపాయాల ద్వారా ద్రవ్య లభ్యత పెంచింది.

ప్రస్తుతం అదనపు ద్రవ్య లభ్యతను ఉపసంహరించుకోవడాన్ని ఆర్‌బీఐ ప్రారంభించింది. విదేశీ మారకపు ద్రవ్య మార్కెట్లో ఆర్‌బీఐ జోక్యం కొనసాగడం, పండగల సమయంలో ప్రజలు అధికంగా నగదు వినియోగించడం వల్ల.. బ్యాంకింగ్ వ్యవస్థలో ద్రవ్య లభ్యత మరింత తగ్గొచ్చు. దీనివల్ల రిజర్వ్ మనీ వృద్ధి మందగించే అవకాశం ఉంది.

**ఒడుదొడుకులు తట్టుకుంటున్నాం**

మన దేశం ఇంధనాన్ని అధికంగా దిగుమతి చేసుకుంటున్నా.. దేశీయ వినియోగం/సేవల రంగం బలంగా ఉండటం వల్ల ప్రపంచ ఆర్థిక పరిణామాల ప్రభావాన్ని తట్టుకోగలుగుతున్నట్లు ఆర్‌బీఐ వివరించింది. రిటెయిల్ ద్రవ్యోల్బణం పెరుగుతూ, వివిధ వస్తువుల ధరలు అధికమవుతున్నందున.. నియంత్రణకు తగిన ద్రవ్య విధాన చర్యలు అవసరమని ఆర్థిక వేత్తలు భావిస్తున్నారు.

# హ్యుందాయ్ నుంచి మిడ్‌సైజ్ ఎస్‌యూవీ..

ఇంటర్నెట్ డెస్క్: హ్యుందాయ్ మోటార్ ఇండియా మిడ్‌సైజ్ ఎస్‌యూవీ సెగ్మెంట్‌లో బేయాన్‌ను లాంచ్ చేసింది. దీని ధరను రూ.9.99 లక్షలుగా (ఎక్స్ షోరూమ్) కంపెనీ నిర్ణయించింది. హ్యుందాయ్ వెబ్‌సైట్ లేదా ఆథరైజ్డ్ డీలర్‌షిప్స్ వద్ద రూ.11 వేలు చెల్లించి దీనిని బుక్ చేసుకోవచ్చు. మిడ్‌సైజ్ ఎస్‌యూవీ సెగ్మెంట్‌లో మారుతీ సుజుకీ విక్టోరిస్‌తో ఇది పోటీ పడనుంది.




హ్యుందాయ్ బేయాన్ 4,245 ఎంఎం పొడవు, 1810 ఎంఎం వెడల్పు, 2600 ఎంఎం వీల్‌బేస్‌తో వస్తోంది. 205 ఎంఎం గ్రౌండ్ క్లియరెన్స్ ఇచ్చారు. స్ప్లిట్ హెడ్‌ల్యాంప్, స్లిమ్ ఎల్‌ఈడీ డీఆర్‌ఎల్స్ ఉన్నాయి. పెటల్ స్టైల్ అల్లాయ్ వీల్స్ ఇచ్చారు. 505 లీటర్ల బూట్ స్పేస్ కల్పించారు.

ఇంటీరియర్ విషయానికొస్తే.. 12.3 అంగుళాలు కలిగిన రెండు డ్యాష్‌బోర్డులు ఇచ్చారు. ఒకటి ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్, మరొకటి ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్ కోసం కేటాయించారు. దేశంలోనే తొలిసారి జనరేటివ్ ఏఐ వాయిస్ అసిస్టెంట్ సదుపాయాన్ని ఇందులో అందిస్తున్నారు. 70 రకాల కనెక్టెడ్ ఫీచర్లు కలిగిన హ్యుందాయ్ బ్లూలింక్ సదుపాయం ఉంది. ఇందులో 1.5 లీటర్ ఫోర్ సిలిండర్ నేచురల్ యాస్పిరేటెడ్ ఎంపీఐ పెట్రోల్ ఇంజిన్ ఇచ్చారు. ఇది 115 బీహెచ్‌పీ పవర్‌ను, 144 ఎన్‌ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. సిక్స్ స్పీడ్ మాన్యువల్ గేర్ బాక్స్, హ్యుందాయ్ ఇంటెలిజెంట్ వేరియబుల్ ట్రాన్స్‌మిషన్ (ఐవీటీ), ఐవీటీ ఆప్షన్లతో లభిస్తుంది. సీవీటీ వేరియంట్ లీటర్‌కు 18.6 కిలోమీటర్ల మైలేజీ ఇస్తుందని తెలిపింది. ఇందులో ఎకో, నార్మల్, స్పోర్ట్ డ్రైవ్ మోడ్స్ ఉన్నాయి. ఆరు ఎయిర్‌బ్యాగులు, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ కంట్రోల్, హ్యుందాయ్ స్మార్ట్‌సెన్స్ లెవల్ 2 ప్రో-ాణూూా ఫీచర్లు ఉన్నాయి. ఫార్వర్డ్ కొలిజన్ వార్నింగ్, బ్లైండ్ స్పాట్ కొలిజన్ వార్నింగ్, లేన్ కీపింగ్ అసిస్ట్, లేన్ డిపాచర్ వార్నింగ్, డ్రైవింగ్ అటెన్షన్ వార్నింగ్ వంటి సదుపాయాలు ఉన్నాయి.

## సిరీస్ ఆశలు నిలవాలంటే కివీస్ గెలవాల్సిందే..

# హ్యాట్రిక్ విజయంపై భారత్ కన్ను!

సిరీస్ లో 0-2తో వెనుకబడిన కివీస్
హెన్రీ, ఫెర్గూసన్ దూరం.. ఆతిథ్య జట్టుకు ఎదురుదెబ్బ
హ్యాట్రిక్ విజయంపై టీమ్‌ఇండియా గురి
వెల్లింగ్టన్ గాలులు, చిన్న బౌండరీలతో కొత్త సవాలు
రెండో టీ20లో నాలుగు వికెట్లు తీసిన శాంట్నర్‌తో ప్రమాదం




న్యూజిలాండ్‌తో మూడో టీ20కి రంగం సిద్ధమైంది. వరుసగా రెండు విజయాలతో జోరుమీదున్న టీమిండియా మరో గెలుపుతో సిరీస్‌ను కైవసం చేసుకోవాలని చూస్తోంది. మరోవైపు సొంతగడ్డపై ఇప్పటికే రెండు మ్యాచ్‌ల్లో ఓడిన న్యూజిలాండ్‌కు ఇది చావోరేవో పోరు. ఈ మ్యాచ్‌లోనూ ఓడితే సిరీస్ చేజారిపోతుంది. కీలకమైన ఈ పోరుకు ముందు కివీస్‌కు మరో ఎదురుదెబ్బ తగిలింది. ఆ జట్టు ప్రధాన పేసర్లు మాట్ హెన్రీ, లాకీ ఫెర్గూసన్ మూడో టీ20కి దూరమయ్యారు. దీంతో ఒత్తిడిలో ఉన్న ఆతిథ్య జట్టుకు సవాలు మరింత పెరిగింది. క్రైస్ట్‌చర్చ్‌లో జరిగిన రెండో టీ20లో మాట్ హెన్రీ కేవలం రెండు ఓవర్లే బౌలింగ్ చేశాడు. అందులో ఒకటి మెయిడిన్. కాలి కండరాల సమస్యతో ఇబ్బందిపడిన అతడిని మిగిలిన సిరీస్ నుంచి తప్పించారు. ఇతర ఫార్మాట్లకు సిద్ధమయ్యేందుకు అతడి పనిభారాన్ని తగ్గించాలని జట్టు నిర్ణయించింది. లాకీ ఫెర్గూసన్ కూడా రెండో మ్యాచ్‌లో పూర్తి కోటా ఓవర్లు వేయకుండానే మైదానం వీడాడు. ముందు జాగ్రత్త చర్యగా అతడికి మూడో మ్యాచ్‌లో విశ్రాంతి ఇవ్వనున్నారు. ఈ ఇద్దరు లేకపోవడంతో ఆడమ్ మిల్నే, బ్లెయిర్ టిక్నర్‌లపై కివీస్ ఆధారపడాల్సి ఉంటుంది. కైల్ జేమీసన్ కూడా వెల్లింగ్టన్ మ్యాచ్ ఆడిన తర్వాత టెస్టు సిరీస్‌కు సన్నద్ధమయ్యేందుకు ఫోర్డ్ ట్రోఫీలో పాల్గొననున్నాడు.

**గెలుపు జోరులో భారత్..**

**భువీపై ప్రత్యేక దృష్టి**

మరోవైపు టీమిండియా ఇప్పటివరకు అన్ని విభాగాల్లోనూ మెరుగైన ప్రదర్శన చేసింది. తొలి మ్యాచ్‌కు ముందు ఒక్కసారి మాత్రమే ప్రాక్టీస్ చేసినప్పటికీ, బ్యాటింగ్‌లో సత్తా చాటింది. తొలి టీ20లో 226 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించిన భారత్.. రెండో మ్యాచ్‌లో 181 పరుగుల లక్ష్యాన్నీ అందుకుంది. అయితే న్యూజిలాండ్ ఫీల్డింగ్, బౌలింగ్‌లో చేసిన తప్పిదాలు కూడా భారత్ విజయాలకు కారణమయ్యాయి. భారత సీనియర్ పేసర్ భువనేశ్వర్ కుమార్ మాత్రం తన స్థాయికి తగ్గ ప్రదర్శన చేయాల్సి ఉంది. ఈ సిరీస్‌లో ఇప్పటివరకు ఎనిమిది ఓవర్లు వేసి 99 పరుగులు ఇచ్చిన అతడు ఒక్క వికెట్ మాత్రమే తీశాడు. వెల్లింగ్టన్‌లోనైనా పుంజుకుంటాడని భారత జట్టు ఆశిస్తోంది.

**గాలులు.. చిన్న బౌండరీలు కీలకం!**

వెల్లింగ్టన్‌లోని హెచ్‌ఎన్‌ఆర్‌వై స్టేడియం పరిస్థితులు భారత్‌కు కొత్త సవాలు విసరనున్నాయి. 'కేక్ టిన్'గా పేరున్న ఈ మైదానంలో సాధారణంగా బలమైన గాలులు వీస్తుంటాయి. ఇక్కడి పిచ్ కూడా డ్రాప్-ఇన్ పిచ్. మైదానానికి ఇరువైపులా స్క్వేర్ బౌండరీలు సుమారు 60 మీటర్లే ఉండటంతో బ్యాటర్లు భారీ షాట్లతో విరుచుకుపడే అవకాశం ఉంది. ఈ పరిస్థితులకు తగ్గట్టుగా భారత బౌలర్లు తమ వ్యూహాలను మార్చుకోవాల్సి ఉంటుంది. ఇక గాయం నుంచి పూర్తిగా కోలుకోని ఇషాన్ కిషన్ మూడో మ్యాచ్‌కూ అందుబాటులో ఉండడం లేదు. కుడి తొడ కండరానికి స్వల్ప గాయం కావడంతో అతడు ఇంకా కోలుకుంటున్నాడు. దీంతో యువ సంచలనం వైభవ్ సూర్యవంశీకి మరోసారి మూడో స్థానంలో బ్యాటింగ్ చేసే అవకాశం దక్కనుంది. గత మ్యాచ్‌లో ఆడిన జట్టుతోనే భారత్ బరిలోకి దిగే సూచనలు కనిపిస్తున్నాయి.

**గణాంకాల్లోనూ భారత్‌దే పైచేయి**

న్యూజిలాండ్‌తో టీ20ల్లో భారత్ రికార్డు మెరుగ్గా ఉంది. ఇరు జట్ల మధ్య జరిగిన 33 టీ20ల్లో భారత్ 21 గెలవగా, న్యూజిలాండ్ 11 మ్యాచ్‌ల్లో విజయం సాధించింది. ఒక మ్యాచ్ టైగా ముగిసింది. న్యూజిలాండ్ గడ్డపై ఆడిన 14 టీ20ల్లోనూ భారత్ తొమ్మిది విజయాలు సాధించింది. భారత బ్యాటర్ తిలక్ వర్మ ఛేజింగ్‌లో కీలక ఆటగాడిగా ఎదిగాడు. టీ20ల్లో లక్ష్య ఛేదన సమయంలో అతడి సగటు 51.6 కాగా, తొలుత బ్యాటింగ్ చేసినప్పుడు 39.7గా ఉంది. తిలక్ నాటౌట్‌గా నిలిచిన 12 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌ల్లోనూ భారత్ గెలిచింది. మొత్తం టీ20 క్రికెట్‌లో అతడు నాటౌట్‌గా ముగించిన 26 ఇన్నింగ్స్‌ల్లోనూ అతడి జట్టే విజయం సాధించడం విశేషం. 2025 నుంచి ఇప్పటివరకు 52 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో 1,282 పరుగులు చేసిన తిలక్.. 41.4 సగటు, 141.7 స్ట్రైక్‌రేట్‌తో రాణించాడు. అయితే భారత బ్యాటర్లకు కివీస్ కెప్టెన్ మిచెల్ శాంట్నర్ నుంచి ముప్పు పొంచి ఉంది. రెండో టీ20లో అతడు నాలుగు వికెట్లు పడగొట్టాడు. 2025లో స్పిన్ బౌలింగ్‌లో భారత బ్యాటర్లు సగటున 58.2 పరుగులు చేయగా, 2026లో ఆ సగటు 27.3కు పడిపోయింది. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది స్పిన్నర్ల బౌలింగ్‌లో భారత్ వికెట్లు వేగంగా కోల్పోతోంది. ఈ బలహీనతను శాంట్నర్ మరోసారి ఉపయోగించుకోవాలని చూస్తున్నాడు. మొత్తానికి, భారత్ హ్యాట్రిక్ విజయంతో సిరీస్‌ను సొంతం చేసుకుంటుందా? లేక కివీస్ పుంజుకుని పోరును ఆసక్తికరంగా మారుస్తుందా? అనేది చూడాలి.

**మ్యాచ్ వివరాలు**

**తేదీ: అక్టోబర్ 27, మంగళవారం**
**సమయం: మధ్యాహ్నం 12.30 గంటలకు**
**వేదిక: హెచ్‌ఎన్‌ఆర్‌వై స్టేడియం, వెల్లింగ్టన్**
**ప్రత్యక్ష ప్రసారం: సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్**
**లైవ్ స్ట్రీమింగ్: సోనీ లివ్ యాప్, వెబ్‌సైట్**

# స్పోర్ట్స్

## ఒక్క పరుగు తేడాతో డబుల్ సెంచరీ మిస్..

## న్యూజిలాండ్-ఎ పై పడిక్కల్ దండయాత్ర

**న్యూజిలాండ్-ఎతో జరుగుతున్న తొలి అనధికారిక టెస్టులో పడిక్కల్ వీరవిహారం**
**248 బంతుల్లో 24 ఫోర్లు, 3 సిక్సర్లతో 199 పరుగులు**
**అంపైర్ వివాదాస్పద నిర్ణయంతో డబుల్ సెంచరీ మిస్**
**సాయి సుదర్శన్, యష్ రాథోడ్‌లతో భారీ భాగస్వామ్యాలు**
**తొలి ఇన్నింగ్స్ వెనుకబాటు నుంచి ఇండియా-ఎ ఊహించని కంబ్యాక్**



న్యూజిలాండ్-ఎ జట్టుతో జరుగుతున్న తొలి అనధికారిక టెస్టు మ్యాచ్‌లో భారత్-ఎ జట్టు అద్భుత పునరాగమనం (కంబ్యాక్) సాధించింది. భారత యువ బ్యాటర్ దేవదత్ పడిక్కల్ (199) విధ్వంసకర ఇన్నింగ్స్‌తో చెలరేగడంతో మ్యాచ్‌పై ఇండియా-ఎ పూర్తి ఆధిపత్యం సాధించింది. బెర్ట్ సట్‌క్లిఫ్ ఓవల్ మైదానంలో జరుగుతున్న ఈ మ్యాచ్ మూడో రోజు పోరులో పడిక్కల్ సుడిగాలి సెంచరీతో జట్టును సురక్షిత తీరానికి చేర్చాడు. పడిక్కల్ 248 బంతుల్లో 24 ఫోర్లు, 3 సిక్సర్ల సాయంతో 80.24 స్ట్రైక్ రేట్‌తో 199 పరుగులు సాధించాడు. అయితే టీ విరామానికి 10 నిమిషాల ముందు జాక్ గిబ్సన్ బౌలింగ్‌లో అంపైర్ ఇచ్చిన క్యాచ్ ఔట్ నిర్ణయంతో పడిక్కల్ తీవ్ర అసంతృప్తికి లోనయ్యాడు. బంతి బ్యాట్‌కు అసలు తగలలేదని సైగలు చేస్తూ, మైదానంలోనే అంపైర్ నిర్ణయాన్ని సవాలు చేస్తూ నిరాశగా వెనుతిరిగాడు. కేవలం ఒక్క పరుగు తేడాతో ద్విశతకం (డబుల్ సెంచరీ) చేజార్చుకున్నప్పటికీ, అతడు ఆడిన ఇన్నింగ్స్ మ్యాచ్ స్వరూపాన్నే మార్చేసింది.

**ఘోర పతనం నుంచి అద్భుత కంబ్యాక్!**

ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో ఇండియా-ఎ కేవలం 113 పరుగులకే కుప్పకూలగా, న్యూజిలాండ్ 'ఎ' 317 పరుగులు చేసి 204 పరుగుల భారీ ఆధిపత్యాన్ని సాధించింది. రెండో ఇన్నింగ్స్ ప్రారంభంలోనూ ఓపెనర్లు యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్‌లు 9 పరుగులకే పెవిలియన్ చేరడంతో భారత్ తీవ్ర కష్టాల్లో పడింది. ఈ దశలో క్రీజులోకి వచ్చిన పడిక్కల్, సాయి సుదర్శన్ (91)తో కలిసి మూడో వికెట్‌కు ఏకంగా 215 పరుగుల రికార్డు భాగస్వామ్యం నెలకొల్పాడు. ఆ తర్వాత యష్ రాథోడ్‌తో కలిసి మరో 142 పరుగుల విలువైన భాగస్వామ్యాన్ని జోడించాడు. మూడో రోజు ఆట ముగిసే సమయానికి ఇండియా-ఎ 6 వికెట్ల నష్టానికి 378 పరుగులు చేసి, 174 పరుగుల ఆధిక్యంలో నిలిచింది.

**రేసులో పడిక్కల్.. టెస్టు బెర్త్ కోసం గట్టి పోటీ!**

టెస్ట్ క్రికెట్‌లో పడిక్కల్ అద్భుతమైన ఫామ్‌ను కొనసాగిస్తున్నాడు. శ్రీలంక పర్యటనలో స్పిన్నర్లపై ధాటిగా ఆడిన అతడు, ఇప్పుడు న్యూజిలాండ్ వేగవంతమైన పిచ్‌లపై కూడా సత్తా చాటాడు. రాబోయే సీనియర్ టెస్ట్ జట్టులో మూడో స్థానం కోసం పోటీపడుతున్న సాయి సుదర్శన్, పడిక్కల్‌లు ఇద్దరూ ఈ మ్యాచ్‌లో రాణించడం విశేషం. నాలుగు రోజుల ఈ మ్యాచ్ ఆఖరి రోజున భారత్ విజయం సాధించే దిశగా అడుగులు వేస్తోంది.